మోడల్ స్కూల్స్, హాస్టల్స్, నాన్ టీచింగ్ వర్కర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలి



నవ తెలంగాణ - సిద్దిపేట


మోడల్ స్కూల్స్, హాస్టల్స్, నాన్ టీచింగ్ వర్కర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని జిల్లా ప్రగతిశీల మోడల్ స్కూల్ హాస్టల్స్ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు విజయశ్రీ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం పట్టణంలో జిల్లా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనిగంటల భారం తగ్గించాలని, అదే విధంగా నాన్ టీచింగ్ వర్కర్లకు జాబ్ చార్ట్ ప్రకటించాలని, హాస్టళ్లలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలనీ, క్రమం తప్పకుండా ప్రతి నెల వేతనాలు చెల్లించాలనీ, వీక్ ఆఫ్స్ అమలు చేయాలనీ కోరారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

1


నవతెలంగాణ

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం 17 జనవరి 2023







యువతలో క్రీడా నైపుణ్యం పెంచేందుకు ఆటలపోటీలు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

యువతలో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు మకర సంక్రాంతి పండుగ పురస్కరించుకొని సోమవారం మీర్జాపూర్ గ్రామంలో కబడ్డీ, క్రికెట్ క్రీడా పోటీలు నిర్వహించినట్లు సర్పంచ్ తరాల లతా మహేందర్ అన్నారు. టోర్నమెంట్ లో రాణించిన విజేతలకు బహుమతులు అందజేశారు . క్రికెట్ మొదటి బహుమతి రూ.4 వేల రూపాయలు గడ్డం ప్రభాకర్ టీం, ద్వితీయ బహుమతి రూ. 2వేలు శ్రీనివాస్ టీం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు బండి రమణారెడ్డి,గొర్లవీరన్న యాదవ్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పొన్నబోయిన శ్రీనివాస్, తరాల రమేష్ ఇనకొండమల్లారెడ్డి కార్యనిర్వాహకులు సూరంపల్లి రమేష్ ఇటికాల సతీష్ శ్రీమంతుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల పంపిణీ



నవతెలంగాణ-నంగునూరు

సంక్రాంతి పండుగ సందర్భంగా సందర్భంగా నంగునూరు మండలం ముంద్రాయి గ్రామంలో సర్పంచ్ కమలాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య హాజరై బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండెల్లి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ





నవతెలంగాణ-కంది

వాస్తవాలను అందించడంలో నవ తెలంగాణ దినపత్రిక ఎల్లప్పుడూ ముందుంటుందని తహసీల్దార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నవ తెలంగాణ దినపత్రిక 2023 క్యాలెండర్‌ను తహసీల్దార్ విజయలక్ష్మి, నాయబ్ తహసీల్దార్ దినేశ్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దిన పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటా యన్నారు. వాస్తవాలను ప్రజలకు అందించడంలో కృషి చేస్తాయన్నారు. కంది మండలం ఎద్దు మైలారం గ్రామ సర్పంచ్ మల్లారెడ్డి మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి నవ తెలంగాణ దినపత్రిక నిరంతరం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో కంది మండల రిపోర్టర్ బి.ఏల్లయ్య, రెవెన్యూ సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

మంత్రి శ్రీనివాసగౌడ్‌ను కలిసిన నాయకులు



నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండల దుద్దేడ శివారులోని హరిత హెూటల్‌లో మంత్రి శ్రీనివాసగౌడ్‌ను ఆదివారం పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. సిద్దిపేట జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఆరేపల్లి మహదేవ్ గౌడ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు చింతల సాయిబాబా గౌడ సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంబటి బాలచందర్ గౌడ్, దుద్దేడ మాజీ సర్పంచ్ పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్ ఉన్నారు.

ఘనంగా అనంత పద్మనాభస్వామి జాతర



నవ తెలంగాణ-ములుగు

మండలంలోని క్షీరసాగర్ గ్రామంలో సోమవారం అనంత పద్మనాభ స్వామి జాతర మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అనంత పద్మనాభస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్, ములుగు మండల బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జహంగీర్, స్థానిక ఎంపిటిసి కొన్యాల బాల్రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి తదితులున్నారు.

ఘనంగా సంక్రాంతి పండుగ



నవతెలంగాణ-దౌల్తాబాద్

మకర సంక్రాంతి వేడుకలు మండల వ్యాప్తంగా ఆదివారం ఘనంగా జరిగాయి. పాడి పంటలు ఇంటికి చేరిన సందర్భంగా రైతులు జరుపుకునే పండగగా పేరున్న సంక్రాంతి గ్రామాలలో ప్రజలు అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ముఖ్యంగా మహిళలు రంగురంగులతో తీర్చిదిద్దిన ముగ్గులు చూపర్లను ఆకట్టుకున్నాయి. యువతులు ఒకరిని మించి ఒకరు వాకిళ్లలో రంగురంగుల రంగులతో అలంకరించిన ముగ్గులను వేసి తమ సృజనాత్మకతను నిరూపించుకున్నారు. చదువుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లిన విద్యార్థులు, అలాగే బ్రతుకు తెరువు కోసం వివిధ ప్రాంతాలకు వలస వెళ్లిన వారు సైతం పండగ సందర్భంగా గ్రామాలకు చేరుకోవడంతో గ్రామాలు సందడితో కళకళలాడాయి.

'కంటివెలుగు'ను విజయవంతం చేయాలి









- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు
- శిబిరాల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి

నవతెలంగాణ-సంగారెడ్డి

కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ నెల 19న ఉదయం 9 గంటలకు నిర్వహించాల్సిన కంటివెలుగు శిబిరాలపై తీసుకోవాల్సిన చర్యలపై జిల్లాల కలెక్టర్లతో సోమవారం సోమవారం మంత్రి హరీశ్‌రావు రాష్ట్ర సీఎస్ శాంతికుమారి, డీజీపీ అంజనీ కుమార్, వైద్య, ఆరోగ్యశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ రిజ్వితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. కంటి వెలుగు క్యాంపుల నిర్వహణ సమయంలో పోలీసుశాఖ తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ నెల 18న ఖమ్మంలో సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారని, మిగిలిన 32 జిల్లాల్లో ఈ నెల 19న ఉదయం 9 గంటలకు మంత్రులు, ఎమ్మెల్యేలు, శాసనమండలి సభ్యులు, జెడ్పీ చైర్మన్లు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు వారి పరిధిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. కలెక్టర్లు, డీఎంహెచ్ఓ వాట్సప్ గ్రూప్ ద్వారా ప్రతి బృందం సకాలంలో క్యాంపులు ప్రారంభించేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఉదయం 8-45 లోగా బృందాల సభ్యులు క్యాంపు లోకేషన్స్‌కు చేరుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. కంటి వెలుగు క్యాంపులు విజయవంతం అయ్యేందుకు పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఆర్.పి లను భాగస్వాములను చేయాలని తెలిపారు. క్యాంపు నిర్వహణ ముందస్తు సమాచారం ప్రజలకు తెలియజేసి ప్రతి ఇంటికి తెలియజేయాలని సూచించారు. ప్రజలు ఉదయం, మధ్యాహ్న సమయాల్లో వచ్చే విధంగా షెడ్యూల్ చేయాలని మంత్రి సూచించారు. కంటి వెలుగు శిబిరాలకు వచ్చే ప్రజలు తప్పనిసరిగా వారి ఆధార్ కార్డు తీసుకు వచ్చే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాల్లో క్యాంపుల నిర్వహణ కంటే ముందుగా సంబంధిత ఆశా, ఎఎన్ఎం లు పర్యటించి షెడ్యూల్ వివరాలు తెలియజేస్తూ కంటి వెలుగు పై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు నిర్వహిస్తున్నందున కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రణాళికాబద్ధంగా ప్రజలు క్యాంపుల్లో కంటి పరీక్షలు నిర్వహించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ డాక్టర్ శరత్ మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. విద్యుత్ సరఫరా నిరంతరంగా ఉండేలా చూడాలన్నారు. అదనపు కలెక్టర్ రాజర్షి షా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.గాయత్రి దేవి , జిల్లా పంచాయతి అధికారి సురేష్ మోహన్, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండపాక: ఈ నెల 19వ తేదీ ఉదయం 9 గంటల నుంచి కంటి వెలుగు కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించడానికి జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని మంత్రి హరీశ్‌రావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు హైదరాబాద్ నుంచి సీఎస్ శాంతికుమారి అన్ని జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, డీఎంహెచ్ఓ, డీపీఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఈ నెల 18న మధ్యాహ్నం ఖమ్మంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. ఈ నెల 19న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో మంత్రులు, ఎంపిలు, ఎంఎల్ఏలు, జెడ్పీచైర్మన్, మునిసిపల్ చైర్మన్, జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్‌లు అందరూ కోఆర్డినేట్ చేసుకోని తప్పనిసరిగా ఉదయం 9 గంటలకు ప్రారంభించేలా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, డీఎంఎచ్ఓ షెడ్యూల్ రూపొందించుకోవాలన్నారు. అనంతరం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు విజ్ఞప్తి మీమీ సెంటర్ ప్రాంతాల్లో ఉన్న ప్రతి ఒక్కరిని టేస్టులు చేశాకే కార్యక్రమం ముగించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలిస్ కమిషనర్ శ్వేత, డిఎంఎచ్ఓ కాశీనాథ్, డిపిఓ దేవకిదెవి, మున్సిపల్ కమిషనర్లు, వైద్య ఆరోగ్య శాఖ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ -గజ్వేల్: తెలంగాణ ప్రభుత్వం రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా సిద్దిపేట జిల్లాలో చేపట్టాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. సోమవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డులో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో కంటి వెలుగు కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేయాలన్నారు. ఈనెల 18 నుండి ప్రారంభమైన కంటి వెలుగు కార్యక్రమం ప్రతి వార్డులో కంటి సమస్య ఉన్న వారిని ప్రత్యేక శిబిరానికి తీసుకురావాలని ఆశ వర్కర్లకు, అంగన్వాడి, మెడికల్ సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రత్యేక శిబిరం వద్ద ఎలాంటి లోటు పాట్లు రావద్దన్నారు. అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. కంటి వెలుగు కార్యక్రమం నిర్వహణ విధానాన్ని ఆయన అవగాహన కల్పించారు. పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ సూచించిన విధంగా కంటి వెలుగు కార్యక్రమం ముందుకు తీసుకపోవాలన్నారు. రెండో విడత కార్యక్రమం అధికారులు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలోగజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, డిఎంహెచ్ఓ కాశీనాథ్, డిప్యూటీ డిఎంహెచ్ఓ విజయ రాణి, మున్సిపల్ కమిషనర్ విద్యాధర్, మెడికల్ ఆఫీసర్ రాహుల్, కౌన్సిలర్ బొగ్గుల చందు, బాలమణి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-ములుగు: తెలంగాణను సంపూర్ణ అంధత్వం నిర్మూలన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందని. సిద్దిపేట జిల్లాలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జీవన్ ప్రశాంత్ పాటిల్ తెలిపారు. సోమవారం ములుగు గ్రామంలో కంటి వెలుగు ఏర్పాట్లను పరిశీలించారు. కలెక్టర్ జీవన్‌ప్రశాంత్ పాటిల్ మాట్లాడుతూ ఈ నెల 18 నుంచి ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న రెండో విడత కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికతో ముందస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ సోమవారం ములుగులోని కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించారు. ములుగులో 19 నుంచి కంటివెలుగు కార్యక్రమం మొదలు పెట్టాలన్నారు. శిబిరాల నిర్వహణపై ముందస్తుగా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. శిబిరాల నిర్వహణ బాధ్యత మండల వైద్యాధికారులదేనని, ప్రధానంగా పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలు గ్రామ పంచాయతీ వంటి భవనాలలో ఈ శిబిరాలను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. జనాభాను బట్టి ఒక్కో ప్రాంతంలో మూడు నాలుగు రోజులు శిబిరాలు కొనసాగుతాయన్నారు. ఒక రోజు ముందుగా టోకెన్లు ఇవ్వాలన్నారు. శిబిరానికి వచ్చేటప్పుడు తప్పనిసరిగా ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ తీసుకురావాలని సూచించారు. ప్రిస్క్రిప్షన్ రాసిన వారికి పక్షం రోజుల్లో కంటి అద్దాలు అందజేస్తామని తెలపాలని సూచించారు.

మల్లన్న ఆలయ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

- పనులను పరిశీలించిన రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్‌కుమార్







నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ కమిషనర్ అనిల్ కుమార్ సోమవారం పరిశీలించారు. ఈసందర్భంగా, బండగుట్ట గుట్టపై నిర్మిస్తున్న 55గదుల వసతి గృహల సముదాయం,దాసారం గుట్టపైకి వేస్తున్న రోడ్డు నిర్మాణపనులు, సాముహిక మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఆలయ అర్చకులు, అధికారులు ఆయనకు ఘనస్వాగతం పలికారు స్వామి వారికి ముఖ మండపంలో పట్నాం వేసి మొక్కులు చెల్లించి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు అధికారులకు ఆలయం లో జరుగుతున్న అభివృద్ధి పనులు త్వరగా పూర్తీ చేయాలని సూచించారు. మురుగుదొడ్ల నిర్మాణం మాత్రం జాతర మొదటి వారం వచ్చే ఆదివారం నాటికి అందుబాటులోకి తీసుకురావాలని ఆలయ ఈవో బాలాజీని ఆదేశించారు. స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ చూడలని అధికారులకు, ధర్మకర్తలకు సూచించారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ గీస భిక్షపతి ఆలయ ఏఈవో అంజయ్య, ప్రధానార్చకులు మహాదేవుని మల్లికార్జున్, ఆలయ ధర్మకర్తలు బుచ్చిరెడ్డి, ఆలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

కొమురవెల్లి మల్లన్న ఆలయంలో జరుగుతున్న అవకతవకలపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-కొమురవెల్లి: కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో జరుగుతున్న అవకతవకలపై చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం కొమరవెల్లి మల్లన్న ఆలయానికి వచ్చిన రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ కమిషనర్ అనిల్ కుమార్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను సీపీఎం, బీజేపీ ఆధ్వర్యంలో వేరువేరుగా అందించారు అనంతరం వారు మాట్లాడుతూ కొమరవెల్లి మల్లికార్జున స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు పార్కింగ్ స్థలం లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆలయ పరిసరాలలో ఉన్న 22 ఎకరాల దాసారం గుట్టను కొనుగోలును చేయాలన్నారు. ఆలయం వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులు ఏండ్ల తరబడి నత్తనడకన సాగుతున్నాయని వాటిని వెంటనే పూర్తీ చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఆలయ చైర్మన్ ఇష్టారీతిగా వ్యవహరించి చైర్మన్ పదవినే అపహస్యం చేసే విధంగా వ్యవహరిస్తున్న చైర్మన్ గీస భిక్షపతి పై చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. జాతర మొదటి వారం సమీపిస్తున్న ఇప్పటివరకు ఎలాంటి ఏర్పాట్లు లేవని కమిషనర్ కు తెలిపారు వెంటనే అభివృద్ధి పనులు చేపట్టి భక్తుల సౌకర్యాలను మెరుగుపరచకపోతే సిపిఎం బిజెపి పార్టీల ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రామ్ సాగర్ సర్పంచ్ తాడూరి రవిందర్, సనాది బాస్కర్ ఉల్లంపల్లి సాయిలు. బక్కెల్లి బాలకిషన్. బిజేపి నాయకులు, బూరుగు సురేష్ గౌడ్ దండ్యాల వెంకట్రెడ్డి, కృష్ణారెడ్డి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గోదా రంగనాయకుల కల్యాణం



నవతెలంగాణ-కోహెడ

కోహెడ మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఆదివారం సంక్రాంతిని పురస్కరించుకొని శ్రీ గోదా సమేత శ్రీ రంగనాయకుల కల్యాణోత్సవం వైభవోపేతముగా కన్నుల పండుగగా జరిగింది. అర్చక నిర్వహకులు డాక్టర్ కోహెడ ప్రసాద రావుశర్మ ఆధ్వర్యంలో ఉత్సవ మూర్తులను అలంకృత మండపంలో ఉంచి కళ్యాణ తంతు నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా నెల రోజుల తిరుప్పావై పాశుర పఠన సేవా దీక్ష వ్రతాచరణ పూర్తి అయినందున ఈ కళ్యాణోత్సవం నిర్వహించడం అనాదిగా వస్తున్న సంప్రదాయం అని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేక పూజలు అలంకరణ గావించి కళ్యాణోత్సవము వేద మంత్రోచ్ఛారణ మధ్య నిర్వహించారు. పలువురు స్త్రీలు తమ ఇండ్లలో పూజించిన గోదా రంగనాయకుల పెరుమాండ్ల ప్రతిమలను ఆలయములో జరుగుతున్న కళ్యాణోత్సవ సమయంలో తమ విగ్రహాలకు సైతం కళ్యాణం, పూజలు గావించారు. డాక్టర్ ఇంద్రసేనారెడ్డి, పెర్యాల చొక్కారావు, ఎలసాని దర్గారెడ్డి, రామక రవీందర్ పాల్గొన్నారు.

రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను విరమించుకోవాలి



నవతెలంగాణ-కొండపాక

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజావ్యతిరేక విధానాలను తక్షణమే విరమించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో సోమవారం సీపీఎం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు దాసరి కళావతి మాట్లాడుతూ కార్మికుల హక్కులు, కార్మిక చట్టాల రక్షణ, నూతనంగా తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ల రద్దు, విద్యుత్తు సవరణ బిల్లు 2022ను రద్దు చేయాలన్నారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్‌కు బడ్జెట్ కేటాయింపులు, పని దినాలు 200 రోజులకు పెంచాలని, కనీస వేతనం రోజుకు రూ.600 నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ధరల పెరుగుదలను నియంత్రించడం, రైతు పండించే అన్ని ఉత్పత్తులకు కనీస మద్దతు ధర, కేంద్ర ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ చేయాలని అన్నారు. మోడీ కార్పొరేట్ విధానాల వల్ల కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల, ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని మండిపడ్డారు. 3 వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించి దొడ్డిదారిలో అవే విధానాలను అమలు చేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు. మోడీ తీసుకొస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య, సీపీఎం మండల నాయకులు నర్ర ప్రతాపరెడ్డి, బర్మ కొమురయ్య జగపతి నాగరాజు, ఎం.కిష్టయ్య, శ్రీనివాస్, కళ, లచ్చవ్వ, నర్సింలు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగు కార్యక్రమ ఏర్పాట్ల పరిశీలన



నవ తెలంగాణ-దుబ్బాక

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 18 నుంచి రెండో విడత కంటివెలుగు కార్యక్రమాన్ని చేపడుతున్న సందర్భంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు, వైద్య సిబ్బంది సమన్వయం చేస్తూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలని సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ ముజామిల్ ఖాన్ సూచించారు. సోమవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 16 వార్డులో కంటి వెలుగు కేంద్రాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ పాతురి గణేష్ రెడ్డితో కలిసి పరిశీలించారు. డబుల్ బెడ్ రూమ్ ల సముదాయంలో బస్తీ దవాఖాన పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులకు, వైద్య సిబ్బందికి సూచించారు. కౌన్సిలర్ దేవుని లలితా చంద్రయ్య ఉన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు ఉన్నత పాఠశాలలో 2002-2003 లో పదో తరగతి చదివిన విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. గురువులతో సమావేశం ఏర్పాటు చేసుకొని ఒకరినొ కరు ఆత్మీయంగా పలకరించు కున్నారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయు లు మాట్లాడుతూ ఏ రంగంలో ఎంతటి ఉన్నత స్థానంలో ఉన్న జన్మనిచ్చిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, మాతృభూమిని మర్చిపోవద్దని తెలిపారు. సమాజానికి సేవ చేసే విధంగా కృషి చేయాలన్నారు. అనంతరం గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు సీఎం ఓఎస్డీ దేశపతి శ్రీనివాస్, నారాయణఖేడ్ ఆర్డీవో అంబాదాస్ రాజేశ్వర్, వి. జయపాల్ రెడ్డి, నరసింహ్మా స్వామి,కనకయ్య, బాలక్రిష్ణా రెడ్డి,శ్రీనాకర్ రెడ్డి, మోహన్ రెడ్డి, పూర్వ విద్యార్థులు రంజిత్ కుమార్ సురేష్, అమరేందర్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీలో సంగారెడ్డి జిల్లా నాయకులకు చోటు







నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) 5వ రాష్ట్ర మహాసభలు ఈ నెల 13, 14న రంగారెడ్డి జిల్లా మన్నెగూడలో జరిగాయి. టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారిగా సంగారెడ్డి జిల్లా టి.లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శిగా వై.జ్ఞానమంజరి, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులుగా పి.శ్రీనివాసరావు, రాష్ట్ర కమిటీ సభ్యులుగా బి.సాయిలు, కే. అశోక్ , ఎం. సువర్ణ, జే. కాశీనాథ్, ఎం.అమరేశ్వరి, ఎం.శామయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీఎస్ యుటిఎఫ్ సంగారెడ్డి జిల్లా కమిటీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానం- 20-20 రద్దు అయ్యే వరకు, విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమ కార్యాచరణలో భాగమవుతామని తెలిపారు.

మెరిట్‌తో సంబంధం లేకుండా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు ప్రమోషన్ పూర్తి చేయాలి



నవ తెలంగాణ-గజ్వేల్

ఇటీవల ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలకు, ప్రమోషన్లకు సిద్ధమవుతున్న సందర్భంలో గత ఏడు సంవత్సరాలుగా విద్యారంగంలో ప్రమోషన్లు లేక అనేక సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉన్నదని ఎంఈఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శియాదగిరి అన్నారు. సోమవారం గజ్వేల్ లో విలేకరులతో మాట్లాడుతూ దీనిలో భాగంగా రేపు ప్రభుత్వం తీసుకునే విధివిధానాలలో ప్రమోషన్లకు సంబంధించి ఎస్సీ ఎస్టీలకు వారి మెరిట్ ఆధారంగాతో సంబంధం లేకుండా ప్రమోషన్లను ఇవ్వాలన్నారు. ఏ ఒక్క కేడర్ లో కూడా ఈ సందర్భంగా అన్ని రకాల ఖాళీలను చూపిస్తూ 317 జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు 13 జిల్లాల స్పౌస్ బాధితులకు మొదటగా తగు ప్రాధాన్యతను కల్పించాలన్నారు. అనంతరం ప్రమోషన్లు బదిలీలు చేపట్టాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఎంఈఎఫ్ నాయకులు నాగభూషణం, శ్యామల, నల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంతో పాటు మండలంలోని బస్వాపూర్, పోరెడ్డిపల్లి గ్రామాలలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను సోమవారం హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన ఇఈ జనగామ తిరుపతి రావు, పోరెడ్డిపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌రెడ్డి సతీమణి యాదవ్వ మరణించగా వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్, వైస్ ఎంపీపీ తడకల రాజిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, బస్వాపూర్ సర్పంచ్ ఎడబోయిన సత్తయ్య, మాజీ ఎంపీటీసీ కొక్కుల రమేష్ , శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ పొన్నాల లక్ష్మయ్య, బీఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎండీ ఇక్బాల్, తాటిపాముల శ్రీనివాస్, నందిని, మధునాల సాయిబాబు, మంకాల ఎల్లయ్య, ఖాతా రామచంద్రం, కనగండ్ల శంకర్, మంకాల రమేష్, మాంకాల నితిన్, చిట్యాల కిరణ్, మాంకాల అంజి, గజ్జల రాజు తదితరులు ఉన్నారు.

ఎన్‌వైకే ఆధ్వర్యంలో ఫిజికల్ ఫిట్నెస్ డే



నవ తెలంగాణ-సిద్దిపేట

నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ఫిజికల్ ఫిట్నెస్‌డేలో భాగంగా నేషనల్ యూత్ వీక్ సెలబ్రేషన్స్ భాగంగా స్థానిక స్టేడియంలో చిన్నారులకు ఫిట్నెస్ టెస్ట్ నిర్వహించారు. గెలుపొందిన బాలికలకు వాలీబాల్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో బహుమతులు అందించినట్లు వాలీబాల్ యూత్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గుండి ప్రవీణ్ , హ్యాండ్ బాల్ కోచ్ కనకయ్య తెలిపారు.

యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా శ్యామ్



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ ఉపాధ్యాయుడికి రాష్ట్ర కార్యవర్గంలో స్థానం లభించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల 13, 14వ తేదీలలో జరిగిన టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీలో రాష్ట్ర కమిటీ లో రాష్ట్ర కమిటీ సభ్యుడు గా శ్యామ్ ఎంపీపీ ఎస్ ఎల్గోయి పాఠశాలకు అవకాశం ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య రాష్ట్ర ప్రధానకార్యదర్శి చావ రవి,రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి ,జిల్లా అధ్యక్షులు అశోక్, జిల్లా ప్రధానకార్యదర్శి సాయిలు, సంగారెడ్డి జిల్లా నాయకులకు, సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఉద్యమ స్ఫూర్తితో ఉపాధ్యాయుల సమస్యల పై పోరాటం చేస్తానన్నారు. ప్రభుత్వంవిద్యారంగంలో ఉన్న సమస్యలను వెంటనేపరిష్కరించాలని, తెలంగాణరాష్ట్రం లోరెండో పి ఆర్ సిజూల్కై నుండి ఇవ్వాల్సి ఉంది కావున పి ఆర్ సి కమిటీని వెంటనే నియమించాలని, ప్రమోషన్లు, బదిలీలు, నిర్వహించాలని, మన ఊరు -మనబడి కార్యక్రమం అన్ని పాఠశాలలకు వర్తింపజేయాలని కోరారు, అలాగే పాఠశాలలో పారిశుధ్య కార్మికులను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ అర్జీలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం సమీకృత కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (13) ఫిర్యాదులు అందాయి. ప్రజావాణికి అతి తక్కువ సంఖ్యలో ఫిర్యాదుదారులు వచ్చారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో తదితరులు పాల్గొన్నారు.

భార్యను చంపిన భర్త

నవతెలంగాణ-రేగోడు

భార్యను చంపిన భర్తపై కేసు నమోదు చేసిన సంఘటన సోమవారం రేగోడు పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. ఎస్సై సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం... చౌదర్పల్లి గ్రామానికి చెందిన కేశయ్యకు ఇద్దరు భార్యలు. మొదటి భార్య లక్ష్మి(40)తో మనస్పర్థలు ఏర్పాడ్డాయి. ఇద్దరూ గొడవ పడ్డారు. భర్త కేశయ్య, అతని తమ్ముడు ఏవన్ కలిసి లక్ష్మిని కొట్టి చంపేశారు. అనంతరం ఆమె మృతదేహాన్ని గ్రామంలోని వాగులో పడేశారు. మృత్యురాలి అక్క పోచమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

రోడ్డు పనులపై అసహనం



నవ తెలంగాణ-మిరుదొడ్డి

ప్రభుత్వం నిధులు విడుదల చేసిన రోడ్డు పనులు మాత్రం కొనసాగడం లేదు. మంత్రి హరీష్ రావు శంకుస్థాపన చేసిన పనులు సంవత్సరం పూర్తయిన పనులు ప్రారంభం కాకపోవడం పట్ల గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామం నుండి దుంపలపల్లి మీదుగా బలవంతపూర్ గ్రామం వరకు బీటి రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నాలుగు కోట్ల 8 లక్షల రూపాయలు మంజూరు చేసింది. నిధులు మంజూరు కావడంతో మంత్రి హరీష్ రావు 2021 డిసెంబర్ 25 న పనుల ప్రారంభానికి శంకుస్థాపన చేశారు. సంవత్సరం గడిచిపోతున్న నేటికి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే విధంగా రోడ్డు పనులు ఉండడంపై గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. బీటీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి కాకపోవడంతో అటువైపు వెళ్లలేనటువంటి పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి వెంటనే బీటీ రోడ్డు పనులను పూర్తి చేయాలని కోరుతున్నారు.

క్రీడాకారులకు బహుమతుల ప్రదానం



నవ తెలంగాణ-హత్నూర

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా క్రీడాకారులకు పాటల పోటీలు నిర్వహిస్తున్నారు. మంగలి భాగయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు మంగలి వీరేశ ఆటల్లో గెలుపొందిన క్రీడాకారులకు సోమవారం బహుమతులు ప్రదానం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఓపెన్ స్కూల్ ఉమ్మడి మెదక్ జిల్లా కోఆర్డినేటర్ వెంకటస్వామి గౌడ్, గ్రామ సర్పంచి వనజ వీరేశం, లింగారెడ్డి, సంజీవరెడ్డి, రాంరెడ్డి పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



నవ తెలంగాణ- కొండాపూర్

కొండాపూర్ మండలంలోని గంగారం గ్రామంలో నిర్మలమ్మ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆమెకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కు రూ.1.25 లక్షలను టీఎస్‌టీసీ చైర్మన్ చింత ప్రభాకర్ చేతుల మీదుగా సోమవారం అందజేశారు. టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎం.విఠల్, సర్పంచ్ నర్సింలు, గోవర్ధన్‌రెడ్డి, ప్రభు స్వామి, శేఖర్, హనుమంత్ రెడ్డి, వినోద్, భుజంగం తదితరులు పాల్గొన్నారు.

బొల్లారం వైయస్సార్ కాలనీలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం

బొల్లారం మున్సిపాలిటీలోని వైఎస్ఆర్ కాలనీలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు, ఖోఖో, కబడ్డీ, పతంగులను ఎగరవేయడం వంటి ఆటపాటలతో కాలనీవాసులందరూ పాల్గొన్నారు. ముగ్గులు మరియు కబడ్డీ పోటీలలో పాల్గొన్న వారిలో విజేతలను ఎంపిక చేసి స్థానిక వైయస్సార్ కాలనీలోని వరసిద్ధి వినాయక కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి చేతుల మీదుగా వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విఠలాచారి,షేక్ అబ్దుల్ నబీ, సోమేశ్, పాపారావు, మధుసూదన్, హేమామూర్తి, కష్టారావు, సంపత్, తారక్ హనుమంతు పాల్గొన్నారు.

ఘనంగా మాయావతి జన్మదినం



నవతెలంగాణ-నారాయణఖేడ్

నియోజకవర్గ కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి జన్మదిన వేడుకలను ఆ పార్టీ అధ్యక్షులు అలిగే జీవన్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. నారాయణఖేడ్ నియోజకవర్గ ఇన్చార్జి బోరిగి భీమన్న ఉపాధ్యక్షుడు షఫీ, ప్రధాన కార్యదర్శి శంకర్ ,మండల మనూర్ అధ్యక్షులు అనుముల తుకారాం పాల్గొన్నారు.

జాతీయ ఓటరు దినోత్సవాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

నవతెలంగాణ-సంగారెడ్డి



జిల్లాలో ఈ నెల 25న జాతీయ ఓటరు దినోత్సవాన్ని యాక్షన్ ప్లాన్ మేరకు ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డితో కలిసి 13వ జాతీయ ఓటరు దినోత్సవ వేడుకల నిర్వహణపై స్వీప్ నోడల్ అధికారి, ప్రభుత్వ మెడికల్ కళాశాల, ఎమ్మెన్నార్ మెడికల్ కళాశాల, తారా డిగ్రీ కళాశాల, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి, రెవిన్యూ డివిజనల్ అధికారులు, ఏఈఆర్‌ఓలతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.ప్రస్తుతం 13వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని జరుపుకోనున్నట్లు తెలిపారు. జాతీయ ఓటర్ దినోత్సవం లో భాగంగా నిర్వహించు వివిధ కార్యక్రమాలను కోవిడ్ నిబంధనలను పాటిస్తూ నిర్వహించాలని సూచించారు. జాతీయ ఓటరు దినోత్సవం పై విస్తృత ప్రచారం జరగాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో జాతీయ ఓటర్ దినోత్సవాన్ని జిల్లా స్థాయి, ఈ ఆర్వో ఏఈఆర్‌ఓ స్థాయి లో, అదేవిధంగా ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో బూత్ లెవెల్ అధికారులు నిర్వహించాలన్నారు. కొత్తగా నమోదైన ఓటర్లను సన్మానించి వారికి (ఎపిక్ కార్డ్) ఓటరు కార్డు అందజేయాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్వీప్ నోడల్ అధికారి సురేష్ మోహన్,జిల్లా అధికారులు, రెవిన్యూ డివిజన్ అధికారి నగేష్, ప్రభుత్వ ప్రైవేటు మెడికల్ కళాశాలల ప్రిన్సిపల్స్, తారా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గోవిందరామ్, ఏ ఈ ఆర్ ఓ లు, కలెక్టరేట్ ఏవో మహిపాల్ రెడ్డి, ఎన్నికల విభాగపు సూపరిండెంట్ తిరుమల రావు, తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరించిన కార్పొరేటర్లు

నవతెలంగాణ-రామచంద్రాపురం





నవతెలంగాణ దినపత్రిక 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను సంక్రాంతి పర్వదినం రోజు రామచంద్రాపురం, భారతి నగర్ కార్పొరేటర్లు పుష్ప నాగేష్, సింధు ఆదర్శ్ రెడ్డిలు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న మంచి, చెడులను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసేందుకు నవతెలంగాణ దినపత్రిక నిష్పక్షపాత్రంగా అందరికీ ఆదర్శంగా సమాజ శ్రేయస్సు కోసం పాటుపడుతున్నదని అన్నారు. రాజకీయాలకు, కుల మతాలకు అతీతంగా నిక్కచ్చిగా ఉన్నది ఉన్నట్టు రాయడంలో నవ తెలంగాణ దినపత్రిక ముందుంటుందని అన్నారు. మునుముందు మరిన్ని వసంతాలు పూర్తి చేసుకుంటూ అందరి ఆదరాభిమానాలు పొందుతూ అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ రిపోర్టర్ వాసుదేవ్, రామచంద్రాపురం కార్పొరేటర్ భర్త నగేష్ ,ఖాన్ ,సురేష్ సతీష్, మంజుల మరియు భారతినగర్ కార్పొరేటర్ భర్త ఆదర్శ్ రెడ్డి, అవినాష్ రెడ్డి, సునీత పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎంపీకి వినతి

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంపీ బీబీపాటిల్‌కు విన్నవించామని మాజీ కౌన్సిలర్లు రాములు నేత, జహంగీర్, మూర్తి, రాములు తెలిపారు. సోమవారం జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు బీబీ పాటిల్‌కు బీఆర్ఎస్ కౌన్సిలర్లు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాదులోని ఎంపీ కార్యాలయంలో ఆయనను కలిశారు. జహీరాబాద్ పట్టణంలో చాలామంది నిరుపేదలు సొంత ఇల్లు లేకుండా జీవిస్తున్నారని తెలిపారు. జహీరాబాద్ పట్టణంలోని గవర్నమెంట్ స్థలాన్ని నిరుపేదలకు మంజూరు చేయించి ఆదుకోవాలని కోరారు. స్థలం ఉన్న వారికి రూ.3 లక్షల రుణం మంజూరు చేయించాలన్నారు. ప్రభుత్వం స్థలం ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎంపీ వారికి సూచించారు. జహీరాబాద్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు పి రాములు నేత మహమ్మద్ జహంగీర్ మహమ్మద్ అబ్దులా మోతిరామ్ రాథోడ్ పార్టీ నాయకులు మహమ్మద్ అక్రం పాల్గొన్నారు.

సబ్ రిజిస్టార్ కార్యాలయాన్ని ప్రభుత్వ భవనంలోకి మార్చాలి

నవతెలంగాణ-సదాశివపేట



సబ్ రిజిస్టార్ కార్యాలయాన్ని ప్రైవేటు భవనంలోకి మార్చాలనే ఆలోచనలను అధికారులు విరమించుకోవాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ సదాశివపేట పట్టణంలో ఉన్న సబ్ రిజిస్టార్ కార్యాలయాన్ని ప్రభుత్వ భవనంలోకి మార్చాలన్నారు. ప్రైవేటు భవనంలోకి మార్చడానికి అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని, ఈ ప్రయత్నాలను అధికారులు తక్షణమే విరమించుకొని ప్రభుత్వ భవనంలోకి మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సదాశివపేట పట్టణంలో అనేక ప్రభుత్వ భవనాలు ఖాళీగా నిరుపయోగంగా ఉన్నాయని తెలిపారు. ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో ఖాళీ ప్రభుత్వ భవనాలు ఉన్నాయన్నారు. ఈ భవనాలలోకి సబ్ రిజిస్టార్ ఆఫీస్‌ను మార్చాలని కోరారు. కార్యక్రమంలో సదాశివపేట సీపీఎం ఏరియా కమిటీ సభ్యులు రమేష్ గౌడ్, భూషణం యోసబ్, నాయకులు కుమార్, పాషా, మల్లేశం, శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం బడ్జెట్లో రూ.1,800 కోట్లు కేటాయించాలి

నవతెలంగాణ జోగిపేట



'ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ వట్టినాగు లపల్లి-పఠాన్ చెరు-సంగా రెడ్డి-జోగిపేట మీదుగా మెదక్ రైల్వేలైన్ ఏర్పాటు. రైల్వే మంత్రి అశ్వినీవైష్ణవ్ కేంద్ర బడ్జెట్‌లో రూ.1,800 కోట్లు కేటాయించే విధంగా ప్రత్యేక చొరవ చూపే విధంగా జిల్లా ఎంపీలు కొత్త ప్రభాకర్ రెడ్డి, బీబీ పాటిల్ కృషి చేయాలని జోగిపేట మాజీ మార్కెట్ చైర్మన్, అందోల్ నియోజకవర్గం రైల్వే సాధన సమితి అధ్యక్షులు గంగా జోగినాథ్, మాజీ మార్కెట్ చైర్మన్లు డి.బి.నాగభూ షణం, యం.మల్లికార్జున్, మాజీ ఎంపీపీ .రామా గౌడ్, ఆర్యవైశ్య సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు జూకంటి లక్ష్మణ్, నాయకులు చాపల వెంకటేశం, అల్లే గోపాల్ కోరారు. సోమవారం వారు జోగిపేటలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రైల్వే లైన్ కోసం 22 ఏళ్లుగా చేస్తున్న కృషి నెరవేరేలా జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో సాకారం అయ్యే గొప్ప అవకాశం ఉందన్నారు. జోగిపేట మీదుగా రైల్వే లైన్ ఏర్పాటుకు ఎమ్మెల్యే చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. గతంలో సీఎం కేసీఆర్ సూచన మేరకు జిల్లా మంత్రి హరీష్ రావు సహకారం తో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ లు కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కలిసి రైల్వే లైన్ ఏర్పాటు చేయమని కోరగా ఆయన ఎన్ని కోట్లయినా కేటాయించేందుకు సుముఖత వ్యక్తం చేసినట్టు వారు గుర్తు చేశారు. ప్రస్తుతం కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న తరుణంలో..మరో మారు జిల్లా ఎంపీలు ఈ విషయాన్ని పార్లమెంట్లో సభ దృష్టికి తీసుకువచ్చి నిధులు కేటాయించే విధంగా ప్రత్యేక చొరవ చూపాలని గుర్తు చేశారు.

బాలింత వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం



అనారోగ్యంతో బాధపడుతున్న బాలింత వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేసి మరోసారి మానవత్వం చాటుకున్నారు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి. బొల్లారం మున్సిపల్ పరిధిలోని లక్ష్మీ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న గురప్ప, లక్ష్మి దంపతుల కుమార్తె లావణ్య నెలకితం డెలివరీ ఇన్ఫెక్షన్ కావడంతో సిజరింగ్ చేయడానికి రూ.30 వేలు కావాల్సి వచ్చింది. పేద కుటుంబం కావడంతో విషయం తెలిసి చలించి వారికి బీజేపీ నాయకుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి వైద్య ఖర్చులకు పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. వాళ్ళ తల్లిదండ్రులు మాట్లాడుతూ నువ్వు చల్లగా ఉండాలి బిడ్డ అని దీవెనలు ఇవ్వడం జరిగింది.

క్రీడలతో మానసిక ఉల్లాసం

నవతెలంగాణ-రాయికోడ్





క్రీడలతో మానసిక ఉల్లాసం ఉంటుందని హెలాప్ న్యూరో హస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమూర్తి అన్నారు. మండల పరిధిలోని పీపడ్ పల్లి గ్రామంలో భవాని యూత్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా వాలీబాల్ టోర్నమెంట్లో పాల్గొని గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి రూ.25 వేలు మనీ ప్రైస్ తో పాటు ట్రోపీని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఆటలు ఆడడం వలన శరీర దఢత్వంతో పాటు మానసిక విలాసం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మి అనిల్ కుమార్, మాజీ సర్పంచ్ రవికుమార్ ,స్పోర్ట్స్ ఆర్గనైజర్ నర్సింలు, ప్రొఫెసర్ లింగం, యూత్ అధ్యక్షులు బస్ లింగప్ప, యువజన సంఘం సభ్యులు లింగప్ప, బక్కప్ప, రాజు, తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు సౌకర్యాలు కల్పించండి

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

పుల్లూరుబండ జాతరకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర ఆర్థిక వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సోమవారం హైదరాబాద్ మంత్రి నివాసంలో పుల్లూరు బండ జాతర గోడపత్రిక ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ పుల్లూరు బండ క్షేత్రం లో ఈ నెల 20 నుండి 24 వరకు 5 రోజుల పాటు జరిగే జాతర కు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో ప్రసిద్ధ గాంచిన పుణ్యక్షేత్రం అయిన పుల్లూరు బండ స్వయంభూ లక్ష్మీ నరసింహస్వామి క్షేత్రానికి వందల వేల సంవత్సరాల ప్రాచీన చరిత్ర ఉందని అన్నారు.లక్ష్మీ నరసింహస్వామి ఇక్కడ స్వయంభూ గా వెలిసాడని 8 వందల ఏండ్ల క్రితం కాకతీయుల కాలం లో ఇక్కడ దేవాలయం నిర్మించారని చెప్పారు.ప్రతి సంవత్సరం మాఘమ అమావాస్య సందర్భంగా ఇక్కడ జాతర ఉత్సవాలు ఘనంగా జరుగుతాయని అన్నారు. జాతర కు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని వివిధ శాఖల అధికారులకు సూచించారు

జాతరకు ప్రత్యేక బస్సులు నడపాలని

టిఎస్ ఆర్. టి. సి. అధికారులను ఆదేశించారు. బండపై ఉన్న గుండం లో భక్తులు స్నానాలు చేసే సందర్భంగా ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక రక్షణ సదుపాయాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. జాతరలో ఎలాంటి ఇబ్బంది కలుగకుండా, అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీస్ శాఖ అధికారుల ను ఆదేశించారు. ముఖ్యమంత్రి కెసీఆర్ సహకారం తో 31 లక్షల, టి టి డి నిధులతో ఆలయాన్ని అభివృద్ధి చేశామన్నారు.. భక్తుల సౌకర్యం కోసం బండ పైకి వాహనాలు వెళ్లడం కోసం 30 లక్షల రూపాయల తో సి సి రోడ్డు నిర్మాణం చేశామని చెప్పారు. పుల్లూరు బండ పై 24 గంటలు మంచి నీటి సౌకర్యం కోసం 70 లక్షల రూపాయలతో 1 లక్ష 20 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ను నిర్మింప చేశామని చెప్పారు..పుల్లూరు బండ స్టేజీ వద్ద 10 లక్షల రూపాయల తో దేవాలయ కమాన్ ను నిర్మింప చేశామని చెప్పారు,50 లక్షల రూపాయల తో దేవాలయం పక్కన కళ్యాణ మండపం భక్తులు,దాతల సహకారం తో 10 లక్షల రూపాయల తో దేవాలయ ప్రాంగణంలో షెడ్ నిర్మాణం చేశామన్నారు..15



లక్షల రూపాయల నిధులతో సుందరమైన సుడా పార్కు ను నిర్మింప చేశామని చెప్పారు.దేవాదాయశాఖ ద్వారా మరో 50 లక్షలు మంజూరు చేశామన్నారు. దేవాలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకులు కలకుంట్ల కృష్ణమాచారి, వంశపారంపర్య అర్చకులు కలకుంట్ల వెంకట నర్సింహ చార్యులు , కలకుంట్ల రంగాచార్యులు,కలకుంట్ల వీణా చారి, గోవర్ధనం నవీన్ కుమారాచార్యులు. సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్, ఎంపిటిసి లతా వెంకట్, మాజీ సర్పంచ్ గడ్డం తిరుపతి రెడ్డి, దుర్గారెడ్డి, దేవాలయ కమిటీ డైరెక్టర్లు కోడూరి శ్రీనివాస్,మొలుగు లక్ష్మీ మల్లేశం,గొడుగు అంజయ్య,కొత్త గొల్ల శ్రీనివాస్, కుంచం బాలయ్య, పుల్లూరు గ్రామ అధ్యక్షుడు చింతకుంట మల్లేశం, బక్క శ్రీనివాస్, చంద్ర మౌళి, తదితరులు పాల్గొన్నారు

క్రీడలు మానసికోల్లాసానికి దోహదం

నవతెలంగాణ జోగిపేట

క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని అక్సానీ పల్లి పిఎసిఎస్ చైర్మన్ నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆందోల్ మండల పరిధిలోని డాకూర్ గ్రామంలో గ్రామ కోకో క్రీడాకారుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల స్థాయి కోకో పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ యువత క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని, క్రీడల్లో రాణించినట్లయితే ఏదైనా సాధించవచ్చు అన్నారు. చదువుతోపాటు క్రీడల్లో చక్కటి ప్రతిభ కనబరిచినట్లయితే పోటీ పరీక్షల్లో స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగ అవకాశాల్లో ప్రత్యేక స్థానం ఉంటుందన్నారు. ఈ పోటీలకు మండల పరిధిలోని 14 టీములు హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.10 వేలు, రెండవ బహుమతి రూ.5వేలు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేరినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాకూర్ మాజీ ఎంపిటిసి కలాలి రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, వార్డు మెంబర్లు శ్రీనివాస్ రెడ్డి, మోహన్, నిర్వాహకులు గణేష్, తరుణ్ రాజ్, గ్రామ పెద్దలు మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్ అజయ్, యువజన సంఘాల నాయకులు పద్మారావు, ప్రవీణ్, పీఈటీలు కనక ప్రసాద్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.





నవతెలంగాణ-సదాశివపేట: మండలంలోని నిజాంపూర్ లో అంబేద్కర్ యూత్ అధ్వర్యంలో జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్‌ను సోమవారం రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింత ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం చింత ప్రభాకర్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిటిసి మాధవరెడ్డి సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఉప సర్పంచ్ చాకలి రవి గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్ మాజీ సర్పంచ్ కరుణాకర్ విట్టల్ రెడ్డి సత్యనారాయణ కుమ్మరి నర్సింలు రాజశేఖర్ రెడ్డి రైతుబంధు అధ్యక్షులు అమరేందర్ రెడ్డి సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు ఆత్మకూరు నగేష్ సున్నిత సుధాకర్ సత్యనారాయణ సర్పంచులు శేఖర్ సలావుద్దీన్ నరేష్ గౌడ్ యేసయ్య మాజీ సర్పంచ్లు మాణిక్ సత్యం నాయకులు చోటు మియా గోపాల్ రెడ్డి రాందాస్ రమేష్ గ్రామ అంబేద్కర్ యువజన సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-పటాన్ చెరు



తెలుగు సంస్కృతి సంప్రదాయాలు ఏకత్వంలో భిన్నత్వంలో కలిసిపోతాయని మైనార్టీ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు అబీద్ ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలే ఇందుకు నిదర్శనమని పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ముత్తంగి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బీఆర్ఎస్ నాయకులు అబిద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 500 మంది మహిళలు వివిధ రూపాలలో వేసిన ముగ్గులను పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగు ప్రజలు నిర్వహించుకునే ముఖ్య పండుగలో సంక్రాంతి ఒకటని ఈ పండుగ సందర్భంగా మహిళలకు ప్రతి సంవత్సరము అబిద్ ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి 11 వేలు విలువచేసే స్టవ్. ద్వితీయ బహుమతి 8 వేలు విలువచేసే కుక్కర్. తతీయ బహుమతి 4 వేలు విలువచేసే గ్రైండర్. నాలుగో బహుమతి 3000 విలువచేసే కుకింగ్ సెట్ లను అందజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సిహెచ్ ప్రభాకర్ గుప్తా. మాజీ కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ సత్తార్. మేరాజ్ ఖాన్. ఎండి కమురుద్దీన్. ఖాదర్. రవి. ఎండి సోన్ ఖాన్. ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన

నవ తెలంగాణ-కల్హేర్



జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా సోమవారం నూతన నిజాంపేట్ మండలంలోని బాచేపల్లి గ్రామ సంతలో రహదారి భద్రతా నియమాలను తెలియజేస్తూ ఇన్సిడెంట్ మేనేజర్ (ఐఎంఎస్) కాజా మొయినుద్దీన్, పీఆర్‌ఓ శివకుమార్ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఎస్ఏ 161 జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనదారులు అందరూ తప్పనిసరిగా భద్రతా నియమాలను అనుసరించాలన్నారు. రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికులు రాంగ్ రూటు వెళ్లకుండా ప్రమాదాలపై అవగాహన కల్పించడం జరిగింది, మరియు ద్విచక్ర వాహనం పై ప్రయాణం చేస్తున్న వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణిస్తున్న వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం తాగి వాహనం నడప రాదని, మొబైల్ ఫోను మాట్లాడుతూ వాహనం నడప రాదని, అలాగే స్థానికులు సర్వీస్ రోడ్డు ను ఉపయోగించుకోవాలని సర్వీస్ రోడ్డు మీద ప్రయాణం చేస్తున్నప్పుడు 40 స్పీడు మించరాదని గ్రామస్తులకు అవగాహన కల్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ అధ్యక్షులు దుర్గారెడ్డి, స్థానిక గ్రామ సర్పంచ్ పద్మ బాపూజీ, పిఎసిఎస్ చైర్మన్ సంగారెడ్డి, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, హైవే పెట్రోలింగ్ సిబ్బంది, అంబులెన్స్ సిబ్బంది, పాల్గొన్నారు.

సాయివీణకు అభినందన

నవతెలంగాణ-నారాయణఖేడ్



ఖేడ్ పట్టణంలోని మంగళ్ పేటకు చెందిన అంతారం సాయి వీణ సంక్రాంతి పండుగ పురస్కరించుకుని ఇంటిముందు వేసిన చక్కటి ముగ్గులను పరిశీలించిన ఖేడ్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివకుమార్ అభినందించారు. మండల యువజన కాంగ్రెస్ తరపున యువతీ యువకులను విద్య రంగంలో ముగ్గుల పోటీలో డాన్స్ పోటీలు ముందుండాలని కోరుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. ముందు భవిష్యత్తులో అన్ని రంగాల్లో ముందుండి పాల్గొని విజయం సాధించాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివకుమార్ తెలిపారు. సాయి వీణ వేసిన ముగ్గులను చుట్టుపక్కల ఇండ్లవారు కాలనీవాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు. సాయి వీణ విద్యాభ్యాసం రాజ్ బహదూర్ వెంకటరాజా రెడ్డి ఉమెన్స్ కాలేజీలో నారాయణగూడలో మొదటి సంవత్సరంలో చదువుతున్నారు. పదవ తరగతిలో 8.7 శాతం మార్కులు సాధించారు. సెకండియర్లో 9.6 శాతం మార్కులు సాధించి పాసయ్యారు. డిగ్రీ లో 9.1% మార్కులు సాధించి పాసై ప్రస్తుతం పీజీ మొదటి సంవత్సరం చదువుతున్నారు. ఇలాంటి మహిళ యువతులను సమాజంలో ప్రతి ఒక్కరు ప్రోత్సహించి సహకరించాలని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివకుమార్ కోరారు.

నవ తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-నారాయణఖేడ్

ఖేడ్ పట్టణంలో బీఎస్పీ నియోజకవర్గం ఇంచార్జ్ భోర్గి భీమన్న చేతుల మీద నవ తెలంగాణ క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఎస్పీ నారాయణఖేడ్ ఇంచార్జి బోర్గి భీమన్న నియోజవర్గ అధ్యక్షుడు అలిగే జీవన్ నారాయణఖేడ్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు అంబేద్కర్ పూలే సేవ సమితి అధ్యక్షులు రహీం పండరి ప్రధాన కార్యదర్శి శంకరన్న బైండ్ల కృష్ణ బీఎస్పీ మనుర్ మండల అధ్యక్షుడు అనుముల తుకారం సామెల్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

శోక సంద్రంలో పొట్టిపల్లి గ్రామం

నవతెలంగాణ-జహీరాబాద్



గ్రామంలోని ప్రజలందరికీ అన్ని విధాలా వెన్నుదన్నుగా ఉండే ధనరాజ్ ఒకేసారి గుండెపోటుతో మృతి చెందడంతో పొట్టిపల్లి గ్రామం శోకసంద్రంలో మునిగింది. ప్రజలందరూ పెద్ద సంఖ్యలో హాజరై ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొట్టి పల్లి గ్రామ సర్పంచ్ ధనరాజ్ మృతి పార్టీకి తీరని లోటని టీపీసీసీ నాయకులు వై.నరోత్తం అన్నారు. సోమవారం పార్టీ నాయకులతో కలిసి ఝరాసంఘం మండలం పోట్ పల్లి గ్రామానికి వెళ్లి గుండెపోటుతో మృతి చెందిన సర్పంచ్ బి.ధన్‌రాజ్ పాటిల్ పార్థివ దేహానికి నివాళులర్పించారు, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ ప్రతిభాపాటిల్ ఓదార్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జైపాల్ యూసుఫ్ మోయుద్దీన్ జటప్ప తదితరులు పాల్గొన్నారు.



248వ వారం స్వచ్ఛ, భారత్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

గ్రామ పరిశుభ్రతే లక్ష్యంగా నేచర్ ఐకాన్ యూత్ చేపట్టిన స్వచ్ఛ భారత్ కార్యక్రమం 248వ వారానికి చేరుకుంది. మనోహరాబాద్ మండలంలోని కూచారం గ్రామంలో ఆదివారం సంక్రాంతి పండగ అయినప్పటికి గ్రామ పరిశుభ్రతే ముఖ్యమనే ఆశయంతో నేచర్ ఐకాన్ యూత్ సభ్యులు స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని చేపట్టింది. గ్రామంలోని చెరువుకు వెళ్లే దారిలో హరిత హారంలో నాటిన మొక్కలకు ట్రీగార్డులు సరిగా లేకపోవడంతో యువత గార్డులను సరిచేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేస్తున్న గ్రామీణ క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించారు. గ్రామీణ క్రీడా ప్రాంగణం యువతకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. నేచర్ ఐకాన్ యూత్ సభ్యులతో పాటు గ్రామ చిన్నారులు సైతం స్వచ్ఛ భారత్‌లో పాల్గొని యువతకు, ఇతర గ్రామాలకు ఆదర్శవంతంగా నిలుస్తున్నారు.





చికెన్ ధరలు (కే.జీ)

ఫాంరేటు	- రూ.117
రిటైల్	- రూ. 139
విత్‌స్కిన్	- రూ. 202
స్కిన్‌లెస్	- రూ. 229

ఆర్మీ ఉద్యోగిని సన్మానించిన సర్పంచ్

నవతెలంగాణ-చేగుంట



చేగుంట మండలం చందాయిపేట గ్రామ నివాసి, ఆర్మీ ఉద్యోగి మచ్చ కొండల్‌ను ఆర్మీ దేను పురస్కరించుకొని ఆదివారం సర్పంచ్ బుడ్డా స్వర్ణలత భాగ్యరాజు శాలువా కప్పి సన్మానం చేశారు. అనంతరం వారికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంతోష్ కుమార్, వార్డు సభ్యులు సీఎంవెంకటేష్, కో ఆప్షన్ మచ్చ శ్రీనివాస్, ఉపాధ్యాయులు చల్లరామకృష్ణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన ఏడీఏ

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో రామాయంపేట డివిజన్ ఏడీఏ వసంత సుగుణ పంటలను పరిశీలించారు. 20 మంది రైతుల సర్వే నంబర్లలో ఏఏ పంటలు పెట్టారో పరిశీలించి వారితో మాట్లాడారు. ఆయా సర్వేనంబరులో వేసిన పామ్‌ఆయిల్, మామిడి, వరి రకాల పంటలను పరిశీలించారు. ఏడీఏ వసంత సుగుణతో పాటు వ్యవసాయ విస్తరణ అధికారి వి.గణేష్ కుమార్ అక్కడ రైతులు రాకేష్, రాజమల్లు, లచ్చయ్య, నాగరాజు, సూర్య పాల్గొన్నారు.

వివేకానంద యువజన సంఘం నూతన కార్యవర్గం

నవతెలంగాణ-హవెలిఘనపూర్



హవేలీ ఘనాపూర్ స్వామి వివేకానంద యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హవేలీ ఘనపూర్ నూతన అధ్యక్షుడిగా అవినాష్ గౌడ్, ఉపాధ్యక్షులుగా సాయిరాం, సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహేష్, ప్రచార కార్యదర్శులుగా రాము, శివకాంత్, వినయ్, జమీర్, గణేష్, కోశాధికారిగా నవీన్ కుమార్, సలహాదారు సుభాష్ రెడ్డి, ప్రచారాక్ శ్రవణ్, ప్రభాకర్‌లు సమావేశానికి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గుజ్జు సంపత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ

నవతెలంగాణ-మద్దూరు



జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ గుజ్జు సంపత్ రెడ్డికి మద్దూర్ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ జనగామ నియోజకవర్గంలో బలోపేతానికి కృషి చేస్తున్న నియోజకవర్గ ఇంచార్జ్ గుజ్జు సంపత్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

ఎంపీని కలిసిన వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి

నవతెలంగాణ-చేగుంట



చేగుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఈశ్వర్ మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిని హైదరాబాద్ ఆయన నివాసంలో సోమవారం కలిసి నూతన సంవత్సరం, మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ సమస్యలు, తదితర అంశాల గురించి ఎంపీ అడిగి తెలుసుకున్నారని మార్కెట్ కార్యదర్శి ఈశ్వర్ తెలిపారు.

మాయావతి పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-చేగుంట



ఉత్తర ప్రదేశ్ బీఎస్పీ మాజీ ముఖ్యమంత్రి మాయావతి బడుగు బలహీన వర్గాల పెన్నిధి అని బీఎస్పీ చేగుంట మండలాధ్యక్షులు టప్ప భానుచందర్ పేర్కొన్నారు. పట్టణ కేంద్రం మక్క రాజుపేట రోడ్లో వున్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం కుమారి మాయావతి 67వ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కోసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు భానుచందర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా విద్య, వైద్యానికి మాయావతి పెద్ద పీట వేశారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేసిన ఏకైక ఘనత మాయావతికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా నాయకులు ఎల్లం, కార్యకర్తలు ప్రభుదాసు, శ్రీనివాసు,నర్సింలు, మహేష్, శ్రీకాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

నవతెలంగాణ-చేగుంట



సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులను అందజేశారు. మొదటి బహుమతిగా రూ.1500, రెండో బహుమతిగా వెయ్యి రూపాయలు గ్రామ సర్పంచ్ దోరగొల్ల రాములు గ్రామపంచాయతీ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నర్సింలు, ప్రవీణ్, చంద్రం, వడ్ల రాజు, కనకయ్య, రవి, గుర్రాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీకి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-చేగుంట



చేగుంట నార్సింగ్ మండలాల బీఆర్ఎస్ నాయకులు సోమవారం మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేగుంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రజనకుప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, జిల్లా నాయకులు రంగయ్యగారురాజిరెడ్డి, మాజీ పీఎస్ఎస్ చైర్మన్ తౌరియానాయక్, బుడ్డభాగ్యరాజ్ పాల్గొన్నారు.

పట్టణ కేంద్రంలో సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ-చేగుంట



చేగుంట పట్టణ కేంద్రంలో సంక్రాంతి సంబరాలు ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. భోగి, సంక్రాంతి, కనుమ, మూడు రోజుల పండుగను కనువిందు చేశారు. ముగ్గులతో వాకిళ్ల అలంకరించారు. భోగి మంటల వద్ద నృత్యాలు చేశారు. పిండి వంటలతో గ్రామగ్రామాన సంక్రాంతి సంబరాలు చిన్న పెద్ద ప్రతి ఒక్కరు కలిసి గాలిపటాలు ఎగురవేశారు. ఒకరికొకరు పండగ శుభాకాంక్షలు ఫోన్, వాట్సాప్ ద్వారా తెలియజేసుకున్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ-వెల్దుర్తి

గత మూడు రోజుల నుంచి ప్రత్యేక అలంకరణలు ఆకృతులు పిండి వంటలతో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. మూడు రోజులపాటు నిర్వహించిన వేడుకలు నేత్రపర్వంగా సాగాయి. చిన్న పెద్ద తేడా లేకుండా అంతా ఉత్సాహంగా గడిపారు. సంక్రాంతి వేల పలు దేవాలయాల్లో భజన సంకీర్తనలు గావించారు. వాడ వాడలో గాలిపటాలతో విన్యాసాలు చేశారు.

మన ఊరు మన బడి పనులను వెంటనే పూర్తి చేయాలి

డీఈఓ రమేష్ కుమార్

నవతెలంగాణ-నర్సాపూర్



ప్రభుత్వం ప్రవేశపెట్టిన మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాల నడుస్తున్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ కాంట్రాక్టర్, సిబ్బందిని ఆదేశించారు. సోమవారం నర్సాపూర్ మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి ఆయన పాఠశాలలో నిర్మిస్తున్న పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం పనులతో పాటు నల్లాల ఏర్పాటు తదితర పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ రోటం పెద్దులుతో మిగిలిపోయిన పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఆయన నారాయణపురం గ్రామపంచాయతీ పరిధిలోని గంగారం తండాను సందర్శించి విద్య ఆవశ్యకతను వివరించి, బడిబయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలని ఆ తాండవాసులకు సూచించారు. ఈ సందర్భంగా డిఇఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో చేపడుతున్న పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. అదే విధంగా తండాల్లోగాని గ్రామాల్లోని బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రమేష్ కుమార్‌తో పాటు సీఆర్పీ భైరవరెడ్డి కాంట్రాక్టర్ రోటం పెద్దులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన జాతర ఉత్సవాలు

దర్శించుకున్న ఎమ్మెల్యే, ఎఫ్‌డీసీ చైర్మన్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



తూప్రాన్ మండలం ఇస్లాంపూర్‌లో సంక్రాతి పండగ సందర్భంగా స్వయంభు రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మూడు రోజుల పాటు జరిగే జాతర ఉత్సవాలు ఆలయ చైర్మన్ గొల్లపల్లి సురెందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇస్లాంపూర్ గ్రామ శివారులో రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం ఉదయం నుంచే ప్రత్యేక పూజలతో పండగ వాతావరణం నెలకొంది. సాయంత్రం బండ్ల ఊరేగింపు చేపట్టారు. సోమవారం స్వామి వారి సేవ, గ్రామంలో గోపాల కాల్వల కార్యక్రమాన్ని గ్రామ ప్రజలంతా ఆనందోత్సాహాల మధ్య చేపట్టారు. బండ్ల ఊరేగింపు సందర్భంగా దేవాలయం వద్ద సాంప్రదాయం ప్రకారం బెల్లం ప్రసాదాన్ని అందరికి పంచి పెట్టారు. దుబ్బాక ఎమ్మెల్యే రఘుందన్‌రావ్, రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వారికి ఆలయ కమిటీ చైర్మన్ శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్టారెడ్డి, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కొక్కొండ దీపక్‌రెడ్డి, తూప్రాన్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కావేరిగారి భగవాన్‌రెడ్డిలు పాల్గొన్నారు. దేవాలయం వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ చైర్మన్ సురెందర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ జంగం సుకన్య రమేష్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లను చేపట్టారు. జాతర ఉత్సవాలకు తూప్రాన్, వెల్దుర్తి, చేగుంట, శివ్వంపేట తదితర మండలాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరనున్న మాజీ జెడ్పీటీసీ శేష సాయి రెడ్డి

నవతెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్‌లో టీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగలనుందని పలువురు అనుకుంటున్నారు. చిలిపి చెడు మాజీ జెడ్పీటీసీ శేష సాయి రెడ్డి స్థానిక ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి తనను పట్టించుకోవడంలేదని, మండలంలో నిర్వహిస్తున్న వివిధ అభివృద్ధి పనులకు సమాచారం సైతం ఇవ్వడం లేదని మనస్థాపానికి గురై గత కొన్ని గత కొన్ని నెలల క్రితం జెడ్పీటీసీ స్థానానికి, టీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి శేష సాయి రెడ్డి రాజకీయాలకు దూరంగా ఉంటూ మౌనంగా ఉన్న విషయం తెలిసిందే. అయితే శేష సాయి రెడ్డి ఏ పార్టీలోకి వెళ్తారని నియోజకవర్గంలో అప్పటి నుంచే చర్చ జరుగుతూ వస్తుంది. అయితే సోమవారం హైదరాబాద్ షామీర్‌పేట్‌లోని హుజురాబాద్ ఎమ్మెల్యే బీజేపీ చేరికల కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్‌తో శేష సాయి రెడ్డి కలిశారు. దీంతో శేష సాయి రెడ్డి బీజేపీలోకి వెళుతున్నట్లు నియోజకవర్గంలో భారీగా చర్చ జరుగుతుంది. శేష సాయి రెడ్డి గతంలో నర్సాపూర్ నియోజకవర్గం నుంచి సీపీఐ పార్టీ తరపున ఐదు సార్లు గెలుపొందిన మాజీ ఎమ్మెల్యే చిలుముల విట్టల్ రెడ్డికి స్వయానా మనుమడు కావడంతో పాటు తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేంద్ర కనీస వేతనాల మాజీ చైర్మన్ స్వర్గీయ కిషన్ రెడ్డికి కొడుకు అయినందున నియోజకవర్గంలో వారి కుటుంబానికి రాజకీయంగా వ్యక్తిగతంగా ఎంతో పట్టు ఉంది. శేష సాయి రెడ్డి బీజేపీలోకి వెళితే నర్సాపూర్ నియోజకవర్గంలో టీఆర్ఎస్ పార్టీకి భారీ నష్టం జరగనుందని పలువురు చర్చించుకుంటున్నారు. ఇప్పటికే శేష సాయి రెడ్డి, అతని తల్లి సుహాసిని రెడ్డి నర్సాపూర్ నియోజకవర్గంలోని వారి కుటుంబానికి పరిచయం ఉన్న వివిధ పార్టీలో ఉన్న రాజ కీయ నాయకులు, ప్రజా ప్రతినిధు లు, అభిమానులతో ఏ పార్టీలోకి వెళదామని అంతర్గతంగా చర్చలు జరుపుతున్న ట్లు సమాచారం. శేష సాయి రెడ్డి అతని తల్లి సుహాసిని రెడ్డి వేరే పార్టీలోకి వెళితే వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీకి నర్సాపూర్ నియోజకవర్గంలో గట్టి ఎదురు దెబ్బ తలగనుందని పలువురు చర్చించుకుంటున్నారు.

తాగు నీటి సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు

రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



గ్రామంలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్టు గ్రామ సర్పంచ్ రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్ పేర్కొన్నారు. మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామ పంచాయితీ కాళ్ళాకల్‌లోని 11వ వార్డులో ప్రజలకు తీవ్ర త్రాగు నీటి ఇబ్బందులు ఉన్నట్టు ప్రజలు తెలపడంతో ఆదివారం వార్డులో పర్యటించి త్రాగునీటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ ద్వార ఏర్పాటు చేసిన పైప్‌లైన్‌లు పగిలిపోవడంతో త్రాగునీరు రావడం లేదని, నీరు తక్కువగా వస్తున్నట్టు తెలపడంతో వెంటనే పనులను చేపట్టి త్రాగు నీటి సమస్యలను తీర్చనున్నట్టు తెలిపారు. గ్రామాన్ని పరిశుభ్రతలో ఆదర్శంగా తీర్చిదిద్దడానికి గ్రామ ప్రజల సహకారం చాలా ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రతపై అవగాహనతో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సిబ్బందితో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్‌లో ఘన విజయం సాధించిన సుబ్బు టీం





నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలో గత పది రోజులుగా సుల్తాన్ క్రికెట్ టీం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. సీజన్ 3 లో నిర్వహించిన ఈ టోర్నమెంట్ ఆటగాళ్ల నువ్వానేనా అన్నట్టుగా పోటీ పడ్డారు. ఆదివారం ఫైనల్‌కు చేరుకున్న సేవాలాల్ టీం, జీఎస్ఎం సుబ్బు టీం జట్లు హోరాహోరిన పోటీ పడ్డాయి. ఈ పోటీలో మొదట బ్యాటింగ్ చేసిన సేవాలాల్ టీం నిర్ణిత 10 ఓవర్‌లలో 8 వికెట్ల నష్టానికి 104 పరుగులు చేసింది. తరువాత బ్యాటింగ్ చేసిన జీఎస్ఎం సుబ్బు జట్టు 7.3 ఓవర్‌లలో వికెట్ నష్టపోకుండా 106 పరుగులు చేసి ఘన విజయం సాధిచింది. విజేతలకు బహుమతులు అందజేయడానికి నర్సాపూర్ సీఐ షేక్ లాల్ మదర్ ముఖ్య అతిథిగా హాజరై రన్నర్‌గా 2వ స్థానంలో నిలిచిన సేవాలాల్ టీంకు రూ.16 వేల చెక్కుతో పాటు ట్రోఫీని అందించారు. ఘనవిజయం సాధించి మొదటి స్థానంలో నిలిచిన జీఎస్ఎం సుబ్బు జట్టుకు రూ.32 వేల చెక్కుతో పాటు బహుమతిని అందించారు. విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన అనంతరం సీఐ మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజమేనని అన్నారు. ఓడిన వారు నిరాశ చెందొద్దన్నారు. అందులోని మెలకువలు గుర్తించి మున్ముందు విజయం సాధించడానికి ముందుకు సాగాలన్నారు. క్రీడల వల్ల మానసిక ప్రశాంతతతో పాటు ఆరోగ్యవంతంగా ఉంటారని సూచించారు.

అంగరంగ వైభవంగా బండ మల్లన్న జాతర

నవతెలంగాణ-మిరుదొడ్డి

అంగరంగ వైభవంగా బండ మల్లన్న జాతర ఉత్సవాలు ఘనంగా ఆదివారం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిద్దిపేట మెదక్‌తో పాటు పలు జిల్లాల నుంచి బండ మల్లన్న జాతర ఉత్సవాలకు తరలివచ్చారు. అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి జంగాపల్లి గాజులపల్లి గ్రామ లోని ప్రజలు ఎడ్లబలతో ఊరేగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించారు.





ఎమ్మెల్యే, ఎంపీ ప్రత్యేక పూజలు

అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని వీరరెడ్డి పల్లి జంగాపల్లి గ్రామ శివారులో నిర్వహించిన జాతర ఉత్సవాలకు దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిలు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎడ్లబండ్ల ఊరేగింపులో పాల్గొని సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గజ్జల సాయిలు, జెడ్పీటీసీ లక్ష్మీ లింగం, సర్పంచులు వెంకటరెడ్డి, యాదగిరి, తుమ్మల బాలరాజు, బాల నరసింహులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీల అధ్యక్షుడు బాల మల్లేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

నవతెలంగాణ-మద్దూరు

అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని మద్దూరు ఎస్సై నారాయణ హెచ్చరించారు. మండలంలోని బెక్కల్ గ్రామానికి చెందిన చొప్పరి నరేష్ అనే వ్యక్తి అక్రమంగా ఇసుక తరలిస్తూ రేబర్తి గ్రామంలో ట్రాక్టర్ పట్టుబడడంతో ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించినట్ల ఆయన తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రేణుకుమార్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అందత్వ నివారణ కోసం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు పంచమి రేణుకుమార్‌లు సూచించారు. జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ దత్తత గ్రామం గౌతోజిగూడలో కంటి వెలుగు కార్యక్రమంపై సోమవారం గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఈ నెల 18 నుంచి ప్రారంభమవుతున్న కంటి వెలుగు శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకుని వైద్యాన్ని పొందాలని, అవసరమైన వారికి ప్రభుత్వం నుంచే ఉచితంగా కంటి అద్దాలను అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ కార్యదర్శి నాగరాజు, వార్డు సభ్యులు పెంటమ్మ భవాని, శ్రీనివాస్, పద్మ అంజనేయులులతో పాటు అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బైక్‌పై నుంచి పడి యువకుడు మృతి

నవతెలంగాణ-నిజాంపేట



ఆదివారం సాయంత్రం సమయంలో రాయలపూర్ గ్రామానికి చెందిన జిన్నా ప్రవీణ్ (28) తన మోటార్ సైకిల్‌పై బచ్చురాజ్ పల్లికి వచ్చి తిరిగి వెళ్తూ బచ్చురాజ్ పల్లి గ్రామ శివారులోని ఉపేందర్ రెడ్డి భూమి సమీపంలో రోడ్డు పక్కనే ఉన్న చెట్టును ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలై అక్కడిక్కడే చనిపోయినాడు. మృతుని తండ్రి సిద్దయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సర్టిఫికెట్లను పొందిన వారికి పొజిషన్ చూపించాలి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

గతంలో ఇండ్ల స్థలలకై పట్టాలు పంపిణీ చేసిన వారికి తిరిగి పొజిషన్ చూపించాలని జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పంచమి రేణుకుమార్ కోరారు. జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ దత్తత గ్రామం గౌతోజిగూడలో సర్పంచ్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన సోమవారం గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని 457 సర్వే నంబర్‌లోని భూమిని గ్రామానికి చెందిన 74 మందికి గత కాంగ్రెస్ ప్రభుత్వం 2004లో లబ్దిదారులకు ఇంటి స్థలలకై పట్టాలను అందజేసింది. కాని పొజిషన్ చూపకపోవడంతో ఇప్పటి వరకు అలాగే ఉండిపోయింది. కాగా జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రేణేకుమార్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, ఆర్డీవోలకు ఫిర్యాదులు కూడా అందజేశారు. సోమవారం గ్రామంలో గ్రామ సభను ఏర్పాటు చేసి వెంటనే లబ్దిదారులకు నూతన పట్టాలను అందజేసి పొజిషన్ చూపించాలంటూ తీర్మాణం చేశారు. ఇంచార్జ్ కార్యదర్శి నాగరాజు, వార్డు సభ్యులు పెంటమ్మ భవాని, శ్రీనివాస్, పద్మ, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని కాశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పారిశుధ్య కార్మికులకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సింగం ప్రభాకర్ దుస్తులను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణప్రాంతాలలో పారిశుధ్య కార్మికులు చేస్తున్న సేవలు ఎనలేనివన్నారు. సీజన్ వ్యాధులు ప్రభలకుండా మురికి కాలువలు, రోడ్డు శుభ్రం చేస్తూ దోమల నివారణకు కృషి చేస్తున్నారన్నారు. ఈ క్రమంలోనే ఇటీవల కాలంలో అంటు వ్యాధులు ప్రబలకుండా ప్రజలను కాపాడుకోగలిగామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వైకుంఠం, నాయకులు సింగం వెంకటేష్, రాజు, సింగం ప్రభాకర్, అప్పాల సంజీవులు తదితరులున్నారు.

మండల ప్రజకు సంక్రాంతి శుభాకాంక్షలు

పతంగులు ఎగరవేసిన ఎంపీపీ పాండు గౌడ్



నవతెలంగాణ-మర్కుక్

మండల ప్రజలందరికి మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం మండలంలోని కొండ పోశమ్మ ప్రాజెక్టు కట్ట పైన గంగాపూర్-యూసుఫ్ ఖాన్ పల్లి సర్పంచ్ గడ్డం ప్రసాద్‌తో కలసి పతంగులు ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి అంటే పాడి పంటలతో రైతన్న సంతోషంగా ఉండే సమయమని తెలిపారు. మూడు రోజులపాటు ఆనందంగా నిర్వహించుకునే పండుగ అని, ఆడపడుచులు రంగుల ముగ్గులతో గొప్పగా జరుపుకుంటారన్నారు. చిన్నప్పుడు అందరం కలిసి పతంగుల పండుగ సంతోషంగా జరుపుకునేవాళ్లమని గుర్తుచేసుకున్నారు. మోడు వారిన భూములను సస్యశ్యామలం చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా భూగర్భ జలాలు పెరిగి, బోరు బావుల్లో నీళ్ల పుష్కలంగా ఉన్నాయన్నారు. నేడు రైతే రాజుగా పది మందికి అన్నం పెట్టే అన్నదాతగా మారడాన్నారు. ఆ ఘనత సీఎం కేసీఆర్‌కె దక్కుతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసి దేశంలో ఒక విప్లవత్మక మార్పు తీసుకురావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సుర్వే వెంకట్ గౌడ్, సుధాకర్, మేకల శ్రీనివాస్, శ్రీకాంత్ గౌడ్, భాస్కర్, లక్ష్మణ్, ప్రభాకర్, శ్రీనివాస్ గౌడ్, బాలస్వామి, గడ్డ నాగరాజు తదితరులున్నారు.



మూడోసారి ముఖ్యమంత్రిని లక్ష మెజార్టీతో గెలిపిస్తాం

బీఆర్ఎస్ పార్టీ నేత, మాజీ ఎంపీటీసీ నర్సింలు



నవతెలంగాణ-గజ్వేల్ : సీఎం కేసీఆర్ గజ్వేల్ నుంచి మూడోసారి పోటీ చేస్తారని లక్ష మెజార్టీతో గెలిపిస్తామని బీఆర్ఎస్ పార్టీ నేత, గజ్వేల్ మాజీ ఎంపీటీసీ గాలంక నరసింహులు అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 60 సంవత్సరాలుగా గజ్వేల్ రోడ్లను రూపం మార్చిన నాయకుడు రాలేకపోయారని ప్రస్తుత ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యేగా ఉండి రోడ్లన్నీ కొత్తగా రూపం మారుస్తున్నారని ఆయన అన్నారు. మూడోసారి కూడా గజ్వేల్ నుంచి పోటీ చేయాలని అవసరమైతే సంతకాల సేకరణ చేస్తానని ఆయన చెప్పారు. సీఎం రుణం ఎలా తీర్చుకోవాలో తెలియడం లేదన్నారు. అభివృద్ధి చూసి మిగతా పార్టీ నాయకులు పోటీ చేయకూడదు అన్నారు. ముఖ్యమంత్రి ఎప్పటికీ రుణపడి ఉంటామని ఆయన చెప్పారు. గజ్వేల్ మండలంలో ప్రతిరోడ్డు వెడల్పు చేస్తూ రాకపోకలకు ఇబ్బందులు లేకుండా నిధులు మంజూరు చేస్తూ కొత్త రోడ్లు వేసి, పాత రోడ్లను మరమ్మతులు చేస్తున్నారన్నారు. గజ్వేల్ పట్టణం నుంచి పాండవుల చెరువు, దౌల్తాబాద్ వెళ్లే రహదారి రైల్వే ట్రాక్ వరకు రోడ్డు పెద్దదిగా చేయడం వల్ల అనేక సమస్యలకు పరిష్కారమయిందన్నారు.

బీటీ రోడ్ల నిర్మాణానికి రూ.10.94 కోట్లు మంజూరు పట్ల హర్షం



నవతెలంగాణ-నంగునూరు : సిద్దిపేట నియోజక వర్గం నంగునూరు మండలంలోని పలు గ్రామాలకు బీటీ రోడ్ల నిర్మాణానికి రూ.10.94 కోట్ల నిధుల మంజూరు పట్ల ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు పాలమాకుల ప్రాథమిక సహకార సంఘంలో విలేకరులతో మాట్లాడారు. మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, ఆయిల్ ఫామ్ రైతు సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి, సొసైటీ చైర్మెన్‌లు ఎల్లంకి మహిపాల్ రెడ్డి, కోల రమేష్ గౌడ్, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దిపడగ కిష్టారెడ్డిలు మాట్లాడుతూ ఏళ్ల తరబడి మట్టి రోడ్లుగా ఉన్న నంగునూరు మండలంలోని పలు గ్రామాల్లో మట్టి రోడ్లకు మహర్దశ రానుందన్నారు. మట్టి రోడ్లన్నీ బీటీ రోడ్డుగా మారనున్నాయని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో సర్పంచులు పంగ కుమార్, భిక్షపతి నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంగు పురేందర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వేణు చక్రవర్తి, నాయకులు పరమేశ్వర్ రంగు రాజు గౌడ్, ఐలయ్య, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఖమ్మం సభ సక్సెస్ చేయాలి

బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు దుర్గాప్రసాద్



నవ తెలంగాణ- గజ్వేల్

ఖమ్మం జిల్లా కేంద్రంలో ఈ నెల 18న జరిగే బీఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బీఆర్ఎస్ యూత్ నాయకులు తలకొక్కుల దుర్గాప్రసాద్ కోరారు. సోమవారం నవతెలంగాణతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తలపెట్టిన బీఆర్ఎస్ పార్టీ మొదటి సభ విజయవంతం చేయాలని కోరారు. మున్సిపల్ నుంచి భారీగా పార్టీ అభిమానులు, కార్యకర్తలను తరలిస్తామన్నారు. తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. ఖమ్మంలో పెట్టే సభ దేశ చరిత్రలోనే నిలిచిపోవాలని కేసీఆర్ లక్ష్యం పెట్టుకున్నారని దాని అమలు చేసేందుకు క్షేత్రస్థాయిలో కార్యకర్తలుగా నాయకులుగా తామంతా కేసీఆర్ బాటలో నడుస్తామన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్ రావు నాయకత్వంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. గజ్వేల్ మున్సిపల్ అభివృద్ధికి ఇటీవల రూ.23 కోట్ల నిధులతో చేపట్టనున్న పనులను సీఎం ప్రారంభించినట్లు ఆయన చెప్పారు. బీఆర్ఎస్ నాయకుడిగా, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులుగా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ కిట్టు, ఆసరా పింఛన్, రైతు బంధువు, రైతు బీమా, రుణమాఫీ, కళ్యాణ్ లక్ష్మి, షాద్ ముబారక్, సీఎంఆర్ఎఫ్ తదితర పథకాలు దేశ ప్రజలకు అందించాలన్న లక్ష్యంతో బీఆర్ఎస్ పార్టీ ముందుకు వెళుతుందన్నారు. తామంతా కేసీఆర్ వెంటనే ఉంటామని ఆయన చెప్పారు.

సేవరత్న అవార్డు గ్రహీత మేకల కనకయ్య ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి



నవతెలంగాణ-మర్కుక్

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడమే కాక మనిషికి, మనిషికి మధ్య ప్రేమానురాగాలు పెంచుతాయని సేవరత్న అవార్డు గ్రహీత, బీఆర్ఎస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్ అన్నారు. ఆదివారం మండలంలోని పాములపర్తిలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామ యువతకు క్రికెట్ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేసి,గజ్వేల్ ప్రజ్ఞపూర్ మున్సిపల్ కౌన్సిలర్స్ గుంటుకు శిరీష రాజు, మర్కంటి వరలక్ష్మి కనకయ్యతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి, క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరిచి స్నేహపూర్వకంగా ఆడుకోవాలన్నారు. గెలిచినవారు ఓడిన వారిని హేళన చేయకుండా స్నేహ పూర్వకంగా క్రీడా స్ఫూర్తితో మెలగాలన్నారు. క్రీడల వల్ల శారీరకంగా మానసికంగా యువత దృఢంగా తయారవుతారని, ఇటువంటి క్రీడలు ఎల్లప్పుడూ నిర్వహించినా తాను ప్రోత్సహిస్తానని తెలిపారు. క్రీడల్లో గెలుపొందిన ప్రథమ జట్టుకు రూ.6 వేలు, ద్వితీయ జట్లకు రూ4 వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో పాముల పర్తి బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిట్ల మహేష్, బీఆర్ఎస్ నాయకులు పాముల పర్తి కర్ణాకర్, కొంపల్లి శ్రీనివాస్, ప్రభాకర్, నర్సింలు, శ్రీకాంత్, బాలకిషన్, తదితరులున్నారు.

దూల్మిట్టలో ముగిసిన వాలీబాల్ కబడ్డీ క్రీడాపోటీలు



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండల కేంద్రంలో ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు దూల్మిట్ట స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో వాలీబాల్ కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడలలో గెలుపొందిన వారికి మద్దూరు జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి, సర్పంచ్ దుబ్బుడు దీపిక వేణు గోపాల్ రెడ్డిల చేతుల మీదుగా విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. వాలీబాల్ పోటీలలో గజ్వేల్ ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి కరీంనగర్, త్రతీయ బహుమతి పాలమాకుల, కబడ్డీ పోటీలలో ప్రథమ బహుమతి చాట్లపల్లి, ద్వితీయ బహుమతి మద్దూరు సంజీవన క్లబ్, తృతీయ బహుమతి ఏకలవ్య క్లబ్బు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ యాదవ్, స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

యువకులకు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయి


పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి



నవతెలంగాణ-జగదేవపూర్

యుకులకు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయని మండల పిఏసీఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి అన్నారు. మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామంలో సర్పంచ్ ఆలేటి మమతా ఇంద్రసేనరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం టోర్నమెంట్ ర్వహించారు. క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో పాల్గొని ఇంద్రసేనరెడ్డి విజేతగా నిలిచిన టీంకు, రన్నర్ టీంకు, మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్ బహుమతులు, మెమెంటోలు, నగదు బహుమతి అందజేసి అభినందలు తెలిపారు. మొదటి బహుమతి రూ.6000లు, రెండవ బహుమతి రూ.4000లు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నేటితరం విద్యార్థులు, యువతరం టెక్నాలజీ వైపు దూసుకెళ్తున్న తరుణంలో క్రీడలపై ఆసక్తిని పెంపొందించేలా క్రీడా పోటీలు యువతకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం పెంపొందడంతోపాటు ఆరోగ్యంగా ఉండేందుకు ఉపయోగపడుతుందన్నారు. వ్యాయామం ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం మొదటి బహుమతి పొందిన యువకులకు అంబేడ్కర్ సంఘం తరుపున శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు చిత్రపటాలకు పాలాభిషేకం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం అప్పలాయచెరువు గ్రామానికి బీటి రోడ్డు నిర్మాణానికి రూ.2.88 కోట్లు, నూతన గ్రామపంచాయతీ భవనంకు రూ.20 లక్షల నిధులు మంజూరు చేయడం పట్ల సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. గ్రామ సర్పంచ్ గట్టు మల్లవ్వ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గట్టు శ్రీనివాస్, సాయిరెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గం, రెడ్డి, ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ 2,3,4 పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-సిద్దిపేట : గ్రూప్ 2, 3, 4 పోటీ పరీక్షలకు ఎస్సీ అభ్యర్థులకు మూడు నెలలపాటు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి కవిత, స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీకాంత్‌లు తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న జిల్లాకు చెందిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ నెల 17 నుంచి 31 లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మూడు లక్షల లోపు ఆదాయం కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. డిగ్రీ మార్కుల మెరిట్ ఆధారంగా వంద మంది అభ్యర్థులకు సీట్లు కేటాయించబడతాయని తెలిపారు.

ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు







నవతెలంగాణ-గజ్వేల్

ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని శేరిపల్లి గ్రామంలో ముగ్గులు, క్యారం, చెస్, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ రవి పాల్గొని, వాలీబాల్ ఆటను ప్రారంభిచారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. వాలీబాల్ మొదటి బహుమతి రూ.1000లు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థుల సమస్యల పరిస్కారం కోసం నిరంతరం పోరాటం, ఉద్యమాలే కాకుండా, విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికితీయడంలోనూ ఎస్ఎఫ్ఐ ముందుంటుందన్నారు. విద్యాసంస్థల్లో క్రీడలను ప్రోత్సహించే పాఠశాలలు, కళాశాలలు ప్రస్తుతం ఎక్కడ కనబడటం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన విద్యా విధానంలో కూడా విద్యార్థుల క్రీడారంగంలో ప్రోత్సహిస్తున్నట్టు ఎక్కడ కూడా లేదన్నారు. విద్యార్థులు దృఢంగా, చురుగ్గా ఉండాలంటే క్రీడలు కీలకమన్నారు. క్రీడా రంగాన్ని ప్రోత్సహించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. క్రీడా రంగంలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వాలు క్రీడల్లో ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు నాచారం శేఖర్, నాయకులు కర్ణాకర్, అభి, జ్ఞానేశ్వర్, కార్తిక్, మని నాయకురాళ్లు కళ్యాణి, అఖిల, కల్పన, కుసుమ, పూజ, సునిత తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట : భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. భోగి పండుగ రోజున ప్రజలు పాత వస్తువులను, కట్టెలను కాల్చుకుంటూ, వాటి చుట్టూ తిరుగుతూ సంతోషంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ రోజున మహిళలు తమ ఇండ్ల ముందు అందమైన రంగవల్లులను వేసి, గొబ్బెమ్మలను పెట్టారు. చిన్నారుల నుంచి మొదలుకొని పెద్దల వరకు గాలిపటాలను ఎగురవేశారు. రకరకాల పిండి వంటలను మహిళలు తయారు చేశారు. చిన్నారులకు భోగి పండ్లను పోశారు. గంగిరెద్దులవారు వాడల తిరుగుతూ ప్రజల నుంచి కానుకలను స్వీకరించారు. కనుమ రోజున రైతులు తమ వ్యవసాయ పనిముట్లను శుభ్రం చేసి పూజలు నిర్వహించారు. పండుగను ప్రజలు ఆనందోత్సవాలు మధ్య నిర్వహించుకున్నారు.

నవతెలంగాణ-రాయపోల్ : మండల పరిధిలో అన్ని గ్రామాలలో ప్రజలందరూ సంక్రాంతి పండుగను ఉల్లాసంగా సంతోషంగా నిర్వహించుకున్నారు. సంప్రదాయబద్ధంగా శనివారం భోగి, ఆదివారం సంక్రాంతి, సోమవారం కనుమను ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రత్యేకంగా మహిళలు ఇల్లంతా శుభ్రం చేసి సుందరంగా ముస్తాబు చేసి తెల్లవారుజామున ఇళ్ళ ముందు వాకిట్లో రంగురంగుల ముగ్గులను ఆకర్షణీయంగా వేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఇంటిల్లిపాది నూతన వస్త్రాలను ధరించి ప్రత్యేకంగా పిండి వంటలను చేసి కుటుంబ సభ్యులందరితో ఉల్లాసంగా గడిపారు. పిల్లలందరూ సంక్రాంతి రోజున గాలిపటాలు ఎగురవేస్తూ ఆనందంగా గడిపారు.

సంక్రాంతి సందర్భంగా క్రీడాపోటీలు









నవతెలంగాణ-మిరుదొడ్డి

క్రీడలు యువతకు ఎంతో అవసరమని గ్రామ సర్పంచ్ సిద్ధి భారతి భూపతి గౌడ్ అన్నారు. సోమవారం మిరుదొడ్డి మండలం మల్లుపల్లి గ్రామంలో క్రికెట్ గ్రౌండ్‌ను వారు ప్రారంభించి మాట్లాడుతూ క్రీడల వలన ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. విద్యతోపాటు క్రీడలు కూడా ప్రతి ఒక్కరికి అవసరమని తెలిపారు. యువత గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. గ్రామం అభివృద్ధి చెందాలంటే యువతతోనే సాధ్యమవుతుందని తెలిపారు. స్వచ్ఛ గ్రామంగా తీర్చిద్దడానికి ఎల్లవేళలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యాదగిరి, గ్రామస్తులు నరసింహారెడ్డి, ఉపసర్పంచ్ కనకరాజు, వార్డు సభ్యులు గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

మోతే గ్రామంలో..

సంక్రాంతి పండగ సందర్భంగా మోతే గ్రామంలో గ్రామ సర్పంచ్ కాలేరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్‌లో 9 జట్లు పాల్గొనగా, ఫైనల్‌కు విగ్నేశ్వర టీం, సహారా టీం చేరాయి. ఈ రెండు టీం'లలో మొదటి బహుమతిగా విగ్నేశ్వర టీంకు రూ.5000లు, రెండవ బహుమతిగా సహారా టీంకు రూ. 2500లను సర్పంచ్ కాలేరు శ్రీనివాస్ అందించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ అధ్యక్షుడు గొడ్డుబర్ల చంద్రం, ఎస్సీ సెల్, అధ్యక్షుడు బోరేం రాజేశ్వర్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కమ్మరి రవి, స్కూల్ చైర్మెన్ మాయస మురళి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పప్పుల బాపురెడ్డి, ఎన్.వై.యాదవ్, గ్రామ యువజన సంఘాలు, గ్రామ యువకులు, గ్రామస్తులు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్ : క్రీడల్లో గెలుపోటములు సహజమని,స్నేహపూరిత వాతావరణంలో క్రీడలను నిర్వహించుకోవాలని శివారు వెంకటాపూర్ సర్పంచ్ పుట్ట మంజుల నర్సింలు అన్నారు. ఆదివారం శివారు వెంకటాపూర్‌లో కీ:శే. పుట్ట సాయమ్మ-అంజయ్య జ్ఞాపకార్థం గ్రామస్థాయి క్రికెట్ టోర్నీని సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడలలో గెలుపొందిన ప్రథమ జట్టుకు రూ. 5 వేలు, ద్వితియ జట్టుకు రూ.1500 నగదును, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు జి.రాజు, శ్రీకాంత్, భాస్కర్, చంద్రం, సందానంద్, నర్సింలు, ఆర్.బాను, బాబు, శ్రీశైలం, నరేష్, తదితరులున్నారు.

నవతెలంగాణ-తొగుట : క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని సర్పంచ్ మంగ రేణుకా నర్సింలు అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా సోమవారం మండలంలో లింగంపేట గ్రామంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం యువతలో ఉత్సాహం నింపేందుకు క్రీడా పోటీలు నిర్వహిసున్నామన్నారు. పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు, మెమెంటోలు పంపిణీ చేశామన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను అభినంధించి భవిష్యత్తులో మరింత ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు..

గజ్వేల్‌లో మాయావతి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-గజ్వేల్

బీఎస్పీ అధినేత మాయావతి జన్మదినం పురస్కరించుకొని గజ్వేల్ పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి, కేక్ కట్ చేసి ప్రభుత్వ హాస్పటల్లో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మోహన్, జిల్లా ఉపాధ్యక్షులు కాటికెలా ప్రకాష్, సంఘటన మంత్రి బాగానొల్ల రామచంద్రం, జిల్లా కార్యదర్శి నియోజకవర్గ ఇంచార్జ్ కొండనొల్ల నరేష్ గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు గూడూరి కరుణాకర్, నియోజవర్గ ప్రధాన కార్యదర్శి మొండి కరుణాకర్, కోశాధికారి నవీన్, పట్టణ అధ్యక్షులు కోట మహేందర్, కుకునూరుపల్లి మండల అధ్యక్షులు కనకప్రసాద్, ఉపాధ్యక్షులు రబ్బానీ, ప్రధాన కార్యదర్శి అనిల్, నాయకులు అనిల్, నాగరాజ్, సోషల్ మీడియా కన్వీనర్ గణేష్, నియోజకవర్గ నాయకులు మండల్ నాయకులు సెక్టర్ నాయకులు బూత్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా మాయావతి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-బెజ్జంకి

బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు కుమారి మాయావతి జన్మదిన వేడుకలు అదివారం మండల బీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిషాని రామచంద్రం, కరీంనగర్ జిల్లాధ్యక్షుడు నల్లాల శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షుడు బోనగిరి ప్రభాకర్ ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. మండల బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

నేటి నుంచి దుద్దెడ శంభు దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు

ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి
మూడురోజులపాటు బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ-కొండపాక

భక్తుల కోరిన కోరికలు తీర్చే కొండపాక మండలం దుద్దెడలోని స్వయంభు శంభుదేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 17 నుంచి 19వ తేదీ వరకు వైభవంగా నిర్వహించనున్నారు. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన దేవాలయంలో ప్రతి ఏటా ఈ ఉత్సవాలు పుష్య బహుళ దశమి నుంచి మూడు రోజులపాటు నిర్వహిస్తారు. ఉత్సవాల సందర్భంగా దేవాలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. దేవాలయాన్ని రంగు రంగు దీపాలతో అలంకరించారు. పందిళ్ళు వేశారు. మూడో రోజు జరిగే శివపార్వతులకళ్యాణం అట్టహాసంగా జరుగుతుంది. ఈ నెల 17 మంగళవారం విఘ్నేశ్వర పూజతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయని స్వయంభూ శంభు లింగేశ్వర సేవాసమితి అధ్యక్షులు గొల్లపల్లి రామచంద్ర మూర్తి తెలిపారు. పుణ్యాహవాచనము, అంకురార్పణ, మూలవిరాట్ అభిషేకం, అమ్మవారికి అభిషేకం, అలంకరణ, సాయంత్రం శకటోత్సవం దేవాలయం చుట్టూ వాహనాలు బండ్లు తిరగడం, అనంతరం తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. బుధవారం స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్ర వారాభిషేకం, అన్నాభిషేకం, అమ్మవారికి అభిషేకం, నవగ్రహ హెూమం, రుద్ర పాశుపత హెూవనం జరుగుతాయన్నారు. రాత్రి దిప్తి కుంభాలు, రథం ఆలయ ప్రతిక్షణం, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసాద వితరణ జరుగుతుందని తెలిపారు. మూడో రోజు గురువారం ఉదయం స్వామివారి ఎదుర్కోలు, అనంతరం అభిజిత్ లగ్న పుష్కరాంశ సుముహూర్తాన శివ పార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుందని తెలిపారు. అనంతరం అన్నదాన వితరణ, రాత్రి స్వామివారి రథోత్సవం, ఊరేగింపు, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.

కంటి వెలుగు ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్









నవతెలంగాణ-వర్గల్

మండలంలోని అంబర్ పేట గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహణను సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ పరిశీలించారు. వైద్య సిబ్బందికి తగు సూచనలను చేశారు. కంటి వెలుగు కార్యమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, వర్గల్ ఎంపిడిఓ మేరీ స్వర్ణకుమారి, గ్రామ సర్పంచ్, పంచాయతి కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట : పట్టణంలోని వివిధ వార్డులలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాలను డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కాశీనాథ్ మున్సిపల్ కమీషనర్ రవీందర్ రెడ్డిలు పరిశీలించి సిబ్బందికి వివిధ సూచనలను చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగు పథకం రెండవ విడత కార్యక్రమంలో భాగంగా పట్టణంలో 18 సంవత్సరాలు పైబడి, కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా చూడాలని అధికారులను ఆదేశించారు. 18న కార్యక్రమం ప్రారంభం కానున్నందున అన్ని కేంద్రాల వద్ద ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 18న కంటి వెలుగు కార్యక్రమం ఉన్న 5 వార్డులలో ప్రజలకు తెలిసేలా రేషన్ దుకాణాలు, వార్డు కేంద్రం వద్ద, వార్డు జనావాసం అధికంగా ఉండే ప్రాంతాల్లో కంటి వెలుగు కార్యక్రమంకు సంబంధించిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేశామని, పట్టణంలో బీజేఆర్ చౌరస్తా, బస్ స్టాండ్, ముస్తాబద్ చౌరస్తా, విక్టరీ చౌరస్తా వద్ద కంటి వెలుగు సంబంధించి ఏ తేదీలలో ఏ కేంద్రంలో కంటి వెలుగు కార్యక్రమం ఉన్నది, కేంద్రం ఎక్కడ అనే వివరాలతో కూడిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేశామని తెలిపారు. మెప్మా సిబ్బంది టోకెన్‌లు ముందుగానే పంపిణీ చేయాలని ఆదేశించామన్నారు. రోజుకు 400 మందినీ చూడడానికి ఏర్పాట్లను చేస్తున్నామని తెలిపారు. నీరు, కుర్చీలు, టేబుల్, విద్యుత్ సదుపాయం ఉండాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కంటి వెలుగు కార్యక్రమంలో విధులు నిర్వహించే అధికారులకు భోజన సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వైద్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 18వ తేది నుంచి చేపట్టనున్నయ రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చేర్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప-శ్రీధర్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఒకటో వార్డులో సోమవారం ఆమె ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జె. ప్రభాకర్, ఆర్పి వినోద, ఆశా కార్యకర్త హైమావతి పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు : ఈ నెల 18 నుంచి నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని గ్రామ సర్పంచ్ తిప్పని రమేష్ సూచించారు. సోమవారం నంగునూరు మండలం గట్ల మల్యాల గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశం గ్రామ సర్పంచ్ తిప్పని రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. గ్రామంలోని పారిశుద్ధ్యం, వాటర్ సప్లై, వీధి దీపాలు, కంటి వెలుగు కార్యక్రమం, తదితర అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రకాష్ రెడ్డి, వార్డు సభ్యులు బుద్ధి తిరుపతి, ఖమ్మం శ్రీవాణి, పుల్లూరు సుజాత, గుడిపల్లి రాధవ్వ, రాజవ్వ, గ్రామ పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి సంప్రదాయాలను నేటితరానికి అందించాలి

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి మోహన్ రెడ్డి



నవతెలంగాణ-రాయపోల్

సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని తెలుగు సంస్కృతి సంప్రదాయాలను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మామిడి మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం రాయపోల్ మండల కేంద్రంలో ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా ప్రజాహిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ముగ్గులు వేసి గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి తరానికి సంస్కృతి సాంప్రదాయాలు కనుమరుగవుతున్నాయని వాటిని తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. యువత చెడు మార్గాలలో వెళ్లకుండా మంచి మార్గాలను అన్వేషించి వాటిపై మక్కువ పెంచుకోవాలన్నారు. సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని మహిళలు గ్రామాలలో ఉదయం నుంచే ఇంటి ముందు గొబ్బెమ్మలు పెడుతూ సుందరంగా అలంకరించారు. ప్రజాహిత పౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ప్రతి సంవత్సరం బతుకమ్మ పండుగను పురస్కరించుకొని గ్రామంలో సాంప్రదాయ బద్ధంగా పేర్చిన బతుకమ్మలకు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. కావున సాంప్రదాయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. సుందరంగా రంగవల్లులను అలంకరించిన వారిలో మొదటి బహుమతి బైండ్ల శ్రీకన్యకు రూ.2 వేలు, రెండవ బహుమతి తలారి కళ్యాణికి రూ.1500లు, మూడవ బహుమతి పంబాల దీపికకు రూ.1000, నాల్గవ బహుమతి కాసుల స్వప్నకు రూ.500లను అందించారు. పోటీలలో పాల్గొన్న 94 మంది మహిళలకు ప్రోత్సాహకంగా నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మౌనిక రాజిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ ప్రజాహిత ఫౌండేషన్ సభ్యులు రవీందర్ రెడ్డి, నరసింహా రెడ్డి, జనార్దన్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చారి, ప్రవీణ్, ప్రశాంత్, అర్జున్, మంజూరు, ఆత్మ కమిటీ డైరెక్టర్ మురళి, బాల లక్ష్మి, గీత, మాధవి, కవిత, శ్రీలత, అరుణ, అనిత, రఘు రాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి రెండు దరఖాస్తులు



నవతెలంగాణ-సిద్దిపేట

పురపాలక సంఘం కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి టౌన్ ప్లానింగ్‌కు సంబంధించి రెండు దరఖాస్తులు వచ్చినట్లు రెవెన్యూ అధికారి శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు యాదగిరి, శ్రీకాంత్, గోపయ్య, దేవరాజ్ పాల్గొన్నారు.

కరుణాకర్ కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-మిరుదొడ్డి

ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన ఈదారి కరుణాకర్ కుటుంబాన్ని ఆదివారం రుద్రారం ఉప సర్పంచ్ పరశురాములు పరామర్శించి, రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన కర్ణాకర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ రమేష్ గౌడ్, వార్డు మెంబర్ భాగారి రాజయ్య, ఈదారి కనకయ్య, దీపంపల్లి కనకయ్య, గడిల పెద్ద స్వామి, తోడేటి నరసింహులు, ఈదారి చిన్నస్వామి, ఈదారి అరవింద్, భైరవ చారి, బోయిని రామస్వామి, పిట్ల రాములు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఓదార్పు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండల ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు మారుమాముల ఓంకార్ తల్లి మరుమాముల సుశీల మృతి చెందారు. సోమవారం విషయం తెలుసుకున్న ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఆయన వెంట కౌన్సిలర్ అతెల్లి శ్రీనివాస్, కొండ పోచమ్మ డైరెక్టర్ గోలి సంతోష్, అత్తేల్లి లక్ష్మయ్య, ఉప సర్పంచి తోట శ్రీనివాస్ గుప్త, యూత్ అధ్యక్షులు గడియారం స్వామి చారి తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఆపన్న హస్తం "అల్ మదాద్ ఉమతి ఫౌండేషన్"



నవతెలంగాణ- గజ్వేల్

అత్యవసరంగా రక్తం కావాలని సమాచారం అందగానే అల్ మదాద్ ఉమతి ఫౌండేషన్ సభ్యుడైన కృష్ణ ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఆపదలో ఆదుకోనడమే తన లక్ష్యమని కృష్ణ అన్నారు. రక్తం అవసరం ఉందని తోటి స్నేహితులు సమాచారం ఇచ్చారని తెలిపారు. దీంతో వెంటనే బ్లడ్ బ్యాంక్‌కు వెళ్లి రక్తదానం చేసినట్లు చెప్పారు. రక్త దానం చేసినందుకు కృష్ణకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు నవాజ్, జహంగీర్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

మృతుని కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



నవతెలంగాణ-చేర్యాల

మండల పరిధిలోని ముస్త్యాల గ్రామానికి చెందిన బండారి ఓజయ్య అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి బాధపడుతూ కొద్ది రోజుల క్రితం మృతి చెందాడు. ఈ సందర్భంగా వైద్యానికి పెద్ద మొత్తంలో ఖర్చు కాగా మృతుని కుటుంబ సభ్యులు విషయాన్ని మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించి మంత్రి హరీశ్‌రావు సహకారంతో సీఎంఆర్ఎఫ్ నిధుల నుంచి రూ.60 వేలు మంజూరు చేయించినట్లు కిరణ్ కుమార్ తెలిపారు. ఆ చెక్కును సోమవారం మృతుని భార్య బండారి పద్మకు ఆయన అందజేశారు. మృతుని కుటుంబ సభ్యులు సీఎం కేసీఆర్,మంత్రి, హరీశ్‌రావు, కిరణ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జగన్,పీఏసీఎస్ డైరెక్టర్ పి.కమలాకర్, ప్రవీణ్, కొంగరి రవి, రామకృష్ణ,ఉదయ్, వేణు, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ రాష్ట్ర కమిటీలో శ్యామ్‌కు చోటు



నవతెలంగాణ-ఝరాసంగం

ఈ నెల 13, 14వ తేదీలలో జరిగిన టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్రమహాసభలో ఎన్నికైన నూతన రాష్ట్ర కమిటీలో రాష్ట్ర కమిటీ సభ్యుడిగా మండల పరిధిలోని ఎల్గోయి ఎంపీపీఎస్ పాఠశాలకు చెందిన శ్యామ్‌కు చోటు లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ లో తనకు సభ్యునిగా ఎన్నుకున్న రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధానకార్యదర్శి చావ రవి,రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి ,జిల్లా అధ్యక్షులు అశోక్, జిల్లా ప్రధానకార్యదర్శి సాయిలు, సంగారెడ్డి జిల్లా నాయకులకు టీఎస్ యుటిఎఫ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

కేసీఆర్ కప్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎఫ్‌డీసీ చైర్మెన్ ప్రతాప్ రెడ్డి





నవతెలంగాణ-జగదేవపూర్

జగదేపూర్ మండలం కేంద్రంలో సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు రాచర్ల నరేష్ ఆధ్వర్యంలో జరుగుతున్న కేసీఆర్ క్రికెట్ టోర్నమెంట్‌ను సోమవారం ఎఫ్‌డీసీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డిలు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువకులు క్రీడల్లో రాణించాలన్నారు. యుకులు క్రీడల పట్ల ఆసక్తిని చూపాలన్నారు. రచర్ల నరేష్ టోర్నమెంట్‌ను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. నరేష్ సుమారుగా రూ.2 లక్షలు ఖర్చు చేసి రాష్ట్ర వ్యాప్తంగా టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంకు ఇలాంటి నాయకులు చాలా అవసరమన్నారు. గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలతో చిన్నపిల్లలకు, యువకులకు మానసిక ఉల్లాసాన్ని కలిగించడం కోసం కేసీఆర్ క్రీడామైదానాలను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలేశం, ఆత్మ కమిటీ చైర్మన్ గుండ రంగారెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు కిరణ్ కుమార్ గౌడ్, గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, మండల కో ఆప్షన్ ఇక్బాల్, స్థానిక ఎంపీటీసీ కవిత శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ఇటిక్యాల గ్రామ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ గుప్తా, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు, నాచారం డైరెక్టర్ నాగరాజు, ఎంపిటిసిల ఫోరమ్ మండల అధ్యక్షుడు కావ్య దర్గయ్య, జగదేవపూర్ మాజీ సర్పంచ్ కర్ణాకర్, ఉపసర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షుడు బింగి మల్లేశం, వార్డ్ సభ్యులు సత్యం, మహేష్, గణేష్,వెంకటేష్, బాలనర్సయ్య, ఆర్గనైజర్ బండ శ్రీను, కొండపోచమ్మ డైరెక్టర్ కనకయ్య, స్థానిక ఎస్ ఐ కృష్ణమూర్తి , బిఆరెస్ నాయకులు కొంపల్లి శ్రీను, బాలకిషన్, ప్రశాంత్, కళ్యాణ్, నాయకులు మునిర్, ప్రజా ప్రతినిధులు బిఆరెస్ నాయకులు కార్యకర్తలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

అట్రాసిటీ డబ్బులు కాజేసేందుకు యత్నం

గత మూడు నెలలుగా కలెక్టరేట్ చుట్టూ ప్రదక్షిణలు
కుట్రకు ప్లాన్ చేసిన రెవెన్యూ ఉద్యోగి
సస్పెండ్ చేసిన కలెక్టర్ శరత్



నవతెలంగాణ సంగారెడ్డి-సంగారెడ్డి

ఓ అట్రాసిటీ కేసులో ప్రభుత్వం నుంచి వచ్చే పరిహారం కాజేసేందుకు రెవెన్యూ ఉద్యోగి యత్నించాడు. బాధితుల కథనం ప్రకారం... కోహీర్ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన శ్యామలమ్మ, ఆమె భర్త కమలాకర్ జహీరాబాద్ లోని భరత్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు. ఓ వ్యక్తి వారిపై చేసిన అఘాయిత్యానికి బలికావడంతో నిందితుడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో వీరికి రూ.5 లక్షల పరిహారం అందాల్సి ఉన్నది. సత్యం కోహీర్ తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. మూడు నెలల క్రితం బాధితురాలు శ్యామలమ్మకు ఫోన్ చేసి మీకు రావాల్సిన పరిహారం చెక్కు రూ.5 లక్షలు వచ్చింది. వాటిని తీసుకునేందుకు కలెక్టర్ కార్యాలయానికి రావాలని సత్యం తెలిపారు. కలెక్టర్ కార్యాలయానికి వచ్చినవారికి బ్యాంకు అకౌంట్ ఉంటేనే డబ్బులు వస్తాయని, ఆ డబ్బులు రావాలంటే రూ.50 వేల లంచం ఇస్తేనే వస్తాయని వారికి వివరించాడు. అతనే తీసుకెళ్లి బ్యాంకులో ఖాతా తెరిపించాడు. డబ్బులు లేకుంటే రూ.50 వేల కోసం బ్యాంకు చెక్కు ఇవ్వాలని సత్యం బ్యాంకు నుంచి చెక్కు బుక్కు కూడా ఇప్పించాడు. ఆ బ్యాంకు బుక్కు, చెక్కు బుక్కు తీసుకుని కలెక్టరేట్‌కు రావాలని సూచించాడు. మూడు నెలలుగా బాధితులను కలెక్టరేట్ చుట్టూ ప్రదక్షిణలు చేయిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. పరిహారం చెక్కు రాకపోవడంతో బాధితులు నేరుగా సోమవారం కలెక్టర్ శరత్‌ను కలిసి పూర్తి వివరాలు విరించి బోరున విలపించారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఉద్యోగి సత్యం బాధితులకు ఫోన్ చేసి గ్రీవెన్స్‌లోకి ఎందుకు వెళ్లారని, వెంటనే బయటకు రావాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే కలెక్టర్ కోహీర్ తహసీల్దార్‌ను పిలిచి సత్యంను సస్పెండ్ చేయాలని ఆదేశించారు. బాధితులకు మంగళవారం రూ.5 లక్షల పరిహారం అందిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు.

క్రీడలతో మానసికోల్లాసం

ముగిసిన క్రికెట్ టోర్నమెంట్
ఉత్సాహంగా కొనసాగిన ఫైనల్ మ్యాచ్









నవ తెలంగాణ-న్యాల్‌కల్

క్రీడలతో యువకులకు మానసిక ఉల్లాసం ప్రశాంతత లభిస్తుందని జహీరాబాద్ రూరల్ సీఐ నోముల వెంకటేష్ అన్నారు. వారం రోజులుగా రేజింతల్ గ్రామంలో కొనసాగిన క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ముగిసింది. ముఖ్య అతిథిగా సీఐ, ఎస్ఐ, జెడ్పీటీసీ హాజరయ్యారు. క్రీడలు మానసిక ఒత్తిడిని దూరం చేసి ఆరోగ్యంగా ఉంచుతాయన్నారు. క్రికెట్ మ్యాచ్‌కు ప్రోత్సహించిన అడ్వకేట్ నతనియల్‌ను ఘనంగా సన్మానించారు. ఫైనల్ మ్యాచ్‌లో జహీరాబాద్, బూర్దిపాడు తలపడ్డాయి. జహీరాబాద్ జట్టు విన్నర్‌గా, బూర్దిపాడ్ జట్టు రన్నర్‌గా నిలిచాయి. విన్నర్ జట్టుకు రూ.30 వేలు, కప్పు, రన్నర్ జట్టుకు రూ.15 వేలు అందజేశారు. రేజింతల్ యువ నాయకుడు సయ్యద్ జుబేర్ సీఐ, ఎస్సైలను శాలువాతో సత్కరించారు. ఎస్సై వినయ్ కుమార్, జెడ్పీటీసీ స్వప్న భాస్కర్, సర్పంచ్ కుతుబుద్దీన్, మాణిక్ పటేల్, రేజింతల్ మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, సుధీర్‌కుమార్, తిరుపతిరెడ్డి, మెటల్‌కుంట రాజేందర్‌రెడ్డి, పీటర్, మల్లికార్జున్, మల్లేష్, విష్ణువర్ధన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, మజారొద్దీన్, అరుణ్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, సయ్యద్ జుబేర్, ఇంతియాజ్, క్రికెట్ నిర్వాహకులు శ్రీకాంత్, మల్లేష్, శివ, నవ తెలంగాణ రిపోర్టర్ సిద్దు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎప్ చెక్కు అందజేత



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని కర్కపట్ల గ్రామానికి చెందిన కమ్మరి వెంకటేష్‌కు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.25 వేల చెక్కును కర్కపట్ల సర్పంచ్ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బింగి శ్రీశైలం యాదవ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆప్సర్, నాయకులు బాలకృష్ణ, మధుగౌడ్, గణేష్, రాజశేఖర్ రెడ్డి, నర్సింలు, సత్యానారాయణ, ప్రవీణ్, అన్వర్, తదితరులున్నారు.